జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శనివారం 27 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 334 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

# డ్రగ్స్‌కు దూరం.. బంగారు భవిష్యత్తుకు మార్గం

## యువతను కాపాడుకోవడం మనందరి బాధ్యత

## డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యం: - డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి

## డ్రగ్స్‌పై ఉక్కుపాదం: ఏసీపీ కిషన్



**చేవెళ్ల, జూన్ 26 (ప్రజా జ్యోతి):** డ్రగ్స్ మహమ్మారిని సమాజం నుంచి తరిమికొట్టి యువత భవిష్యత్తును కాపాడుకోవాలని శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత తెలంగాణ సాధించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని అన్నారు. చేవెళ్లలోని డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి వైద్య కళాశాల జనరల్ హాస్పిటల్‌లో ఫ్యూచర్ సిటీ పోలీసులు, ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఏసీపీ కిషన్ నిర్వహించిన అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం--2026 అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వైద్య, నర్సింగ్, ఫిజియోథెరపీ విద్యార్థులతో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. క్షణిక ఆనందం కోసం కొందరు యువత తెలియక మాదకద్రవ్యాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ అలవాటు యువత జీవితాలను అంధకారంలోకి నెడుతుందని, - మిగతా2లో

# తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల ప్రత్యేక వేతనల కోసం ఎస్‌బిఐతో ఒప్పందం



**శేరిలింగంపల్లి,జూన్ 26 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక వేతన ప్యాకేజీ ప్రయోజనాల కోసం ఎస్‌బీఐతో ఒప్పందం హైదరాబాద్, జూన్ 25, 2026: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మెరుగైన బ్యాంకింగ్ సేవలను అందించేందుకు భారతీయ స్టేట్ బ్యాంక్ ఎస్‌బీఐ తెలంగాణ ప్రభుత్వంతో గురువారం జూన్ 25, 2026 అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు అత్యుత్తమ బ్యాంకింగ్ సేవలు, ఆర్థిక సౌలభ్యం,ప్రత్యేక ప్రయోజనాలు అందించేలా రూపొందించిన సాలరీ ప్యాకేజీ స్కీమ్ అమలు చేయనుంది. ఈ పథకం కింద డెబిట్,క్రెడిట్ కార్డులపై ప్రత్యేక లైఫ్‌స్టైల్ ప్రయోజనాలు,కుటుంబ సభ్యులకు ప్రత్యేక సదుపాయాలు,సమగ్ర పెన్షన్ ప్యాకేజీ,ఉచిత వ్యక్తిగత ప్రమాద బీమా,విమాన ప్రమాద బీమా, లాకర్ అద్దెపై రాయితీలు,వ్యక్తిగత రుణాలపై ప్రత్యేక సౌకర్యాలు తదితర అనేక విలువ ఆధారిత సేవలను ఎస్‌బీఐ అందించనుంది. ఈ సందర్భంగా ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ నీలేశ్ ద్వివేది మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించే అవకాశం కల్పించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ భాగస్వామ్యం రాష్ట్రంలో ఆర్థిక చేరిక ఉద్యోగుల సంక్షేమ లక్ష్యాల సాధనకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ సంస్థలతో తమ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో,సాంకేతికత ఆధారిత, వినియోగదారుల అవసరాలకు అనుగుణమైన బ్యాంకింగ్ సేవలను తెలంగాణ వ్యాప్తంగా అందించడంలో ఈ అవగాహన ఒప్పందం మరో ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని ఎస్‌బీఐ పేర్కొంది.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో " 28 న చలో కొడంగల్

## తెలంగాణ ఉద్యమ కారుల భారీ ర్యాలీకి మేడ్చల్ జిల్లా నుండి అధిక సంఖ్యలో తెలంగాణ ఉద్యమకారులు పాల్గొనాలి

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గరిక సుధాకర్




**ఉప్పల్, జూన్26,(ప్రజాజ్యోతి)** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో 28న కొడంగల్, తెలంగాణ ఉద్యమకారుల భారీ ర్యాలీకి మేడ్చల్ జిల్లా నుండి అధిక సంఖ్యలో తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు,ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారంగా ఇచ్చిన హామీ అమలులో భాగంగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం గురించి తెలంగాణ ప్రభుత్వం కె .కేశవరావు ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ కారుల గుర్తింపు కమిటీ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఉద్యమకారుల బంధువుగా మారిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపేందుకు ఈ నెల 28 వ (ఆదివారం )తేదీన ఉదయం 10 గంటలకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేవెళ్ల వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి కొడంగల్ కు జరిగే భారీ ర్యాలీకి మేడ్చల్ జిల్లా నుండి అధిక సంఖ్యలో తెలంగాణ ఉద్యమకారులు పాల్గొనాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గరిక సుధాకర్,దొమ్మటి కిరణ్, రాష్ట్ర మీడియాకన్వీనర్,కోకన్వీనర్ కీర్తి శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు డి. వీరాచారి,ఇరువా అశోక్ బండ వినేష్ పిలుపునివ్వడం జరిగింది.దసరం శ్రీనివాస్, ఈ కార్యక్రమం లొ పాల్గొన్నారు.



# ఘనంగా మొహర్రం వేడుకలు

## భక్తిశ్రద్ధలతో పీర్ల ఊరేగింపు.. సామరస్యానికి ప్రతీకగా మొహర్రం ఉత్సవాలు



**మొయినాబాద్ :జూన్ 26( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో మొహర్రం వేడుకలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. మహమ్మద్ ప్రవక్త బోధించిన శాంతి, సోదరభావం, త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గ్రామంలోని పీర్ల దర్గా వద్ద భక్తులు మొక్కులు చెల్లించుకుని ప్రార్థనలు చేశారు.

దప్పుల చప్పుళ్లు, సంప్రదాయ వాయిద్యాల నడుమ పీర్ల ఊరేగింపు గ్రామ వీధుల గుండా వైభవంగా సాగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కులమతాలకు అతీతంగా వేడుకల్లో పాల్గొని సామరస్యాన్ని చాటారు. చిన్నారులు, యువకులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొని మొహర్రం పండుగ విశిష్టతను ప్రతిబింబించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మొయినాబాద్ పోలీస్ శాఖ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మొహర్రం పండుగ త్యాగం, న్యాయం, మానవతా విలువలకు ప్రతీకగా నిలుస్తుందని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో కూడా ఇదే విధంగా మొహర్రం వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆడపడుచులు యువత తదితరులు పాల్గొన్నారు,

# కొత్త పట్టాదారులకు రైతు భరోసా ఛాన్స్

- జూలై 5లోగా దరఖాస్తు చేసుకోవాలి
- చేవెళ్ల ఏఓ శంకర్‌లాల్



**చేవెళ్ల జూన్ 26(ప్రజా జ్యోతి):** రైతు భరోసా వానాకాలం--2026 పథకం కింద కొత్తగా పట్టాదారు పాస్‌బుక్ పొందిన రైతులకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు చేవెళ్ల మండల వ్యవసాయ అధికారి శంకర్‌లాల్ తెలిపారు. అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 2026 జూన్ 15 నాటికి కొత్తగా పట్టాదారు పాస్‌బుక్ పొంది, డిజిటల్ సంతకం పూర్తి చేసిన రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గతంలో పట్టాదారు పాస్‌బుక్ వచ్చినా రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోని రైతులు, బ్యాంకు ఖాతా వివరాలు మార్చుకోవాల్సిన వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. రైతులు తమ గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. దరఖాస్తుకు పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ మొదటి పేజీ జిరాక్స్, రైతు భరోసా దరఖాస్తు ఫారం అవసరమని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ జూలై 5 అని చెప్పారు. గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు రైతులకు ఈ సమాచారం చేరవేసి, అర్హులైన ప్రతి రైతు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకునేలా సహకరించాలని ఏఓ కోరారు. అనురాగం రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఓటర్ నమోదు విషయంలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తప్పవు

టిపిసిసి ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్



**కూకట్ పల్లి, జూన్ 26 (ప్రజా జ్యోతి) :** సర్ కార్యక్రమం నిర్వహణపై పై కాంగ్రెస్ పార్టీ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా బ్లాక్ అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలతో శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శ్రీ హేమదుర్గాభవన్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ హాజరై పార్టీ నాయకులకు సలహాలు సూచనలు అందజేశారు. ఓటర్ జాబితా సవరణలో నాయకులు అప్రమత్తంగా వ్యవహరించాలని, నమోదు విషయంలో నాయకులు ఓటర్లకు సహకరించాలని సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే నాయకుల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మీ మీ డివిజన్ల లో ప్రతి వ్యక్తి ఓటు నమోదయ్యేలా చూడాలని సూచించారు.

# మాదకద్రవ్యాలతో భవిష్యత్ నాశనం

కొత్తూరు సిఐ నరసయ్య

డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి

నాయకులు సుదర్శన్ గౌడ్,దేవేందర్ యాదవ్,కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్

మాదకద్రవ్యాలు నివారణ దినోత్సవం సందర్భంగా కొత్తూరులో సంకల్ప్ వారి సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ






**కొత్తూర్ జూన్ 26 (ప్రజా జ్యోతి)** మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమ వుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని కొత్తూరు సిఐ నరసయ్య అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం పురస్కరించుకొని కొత్తూరు మున్సిపాలిటీలో సంకల్ప సంస్థ తిరుపతిరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సిఐ నర్సయ్య,నాయకులు సుదర్శన్ గౌడ్,దేవేందర్ యాదవ్,కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్,వివిధ గ్రామాల సర్పంచులు హాజరై మున్సిపాలిటీ వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని సిఐ నర్సయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సాయిబాబా,సర్పంచులు దయానంద్ గుప్తా,బాసు నాయక్,కొంత్ర శాంతి శ్రీనివాస్, సుమిత్ర మల్లారెడ్డి,తాజా మాజీ కౌన్సిలర్స్ కోస్గి శ్రీనివాస్,మాదారం నరసింహ గౌడ్,సోమ్లా నాయక్,అనిత శ్రీనివాస్ గౌడ్,నాయకులు నాగరాజు చారి,కడ్రోళ్ల సురేందర్,చిలకమర్రి నరసింహ, ప్రభాకర్ రెడ్డి,నరసింహ గౌడ్, షకీల్,వీరమోని శ్రీనివాస్ ముదిరాజ్, సిటీ కేబుల్ వెంకటేష్,రవి నాయక్, హెడ్ కానిస్టేబుల్ గోపాల్,పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు దూరం.. బంగారు భవిష్యత్తుకు మార్గం“

-మొదటిపేజీ తరువాయి

భవిష్యత్తును నాశనం చేస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. యువతే దేశ భవిష్యత్తు.. వారిని చెడు అలవాట్ల నుంచి కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత” అని పేర్కొన్న ఆయన, డ్రగ్స్‌కు అలవాటు పడిన వారిలో మార్పు తీసుకురావడంలో వైద్యులు, విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఏసీపీ కిషన్ మాట్లాడుతూ.. డ్రగ్స్ వినియోగం నేరాలకు దారితీస్తుందని, సమాజానికి ఇది తీవ్ర ముప్పుగా మారుతోందని అన్నారు. మాదక ద్రవ్యాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని స్పష్టం చేశారు. గంజాయి, డ్రగ్స్ వినియోగించే వారు చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. తెలియక డ్రగ్స్‌కు అలవాటు పడిన వారిని మార్పు దిశగా తీసుకెళ్లడంలో వైద్యులు సహకరించాలని కోరారు. డ్రగ్స్ నియంత్రణలో భాగంగా ప్రతి విద్యాసంస్థలో ప్రత్యేక కమిటీల ఏర్పాటు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్లో సిపి తరుణ్ జోషి నేతృత్వంలో డిసిపి యోగేష్ గౌతమ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు డ్రగ్స్ కు వ్యతిరేకంగా అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. డ్రగ్స్ నిర్మూలనలో వైద్య విద్యార్థులు, డాక్టర్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ మాట్లాడుతూ.. విద్యార్థులు డ్రగ్స్ దుష్పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరరావు, ప్రిన్సిపాల్ జోయారాణి, ఎస్సై తేజశ్రీ, సీఈఓ అజ్మల్ హస్సన్, సీనియర్ నాయకులు మాణిక్యరెడ్డి, రఘువీరారెడ్డి, వినోద్‌రెడ్డి, మల్లారెడ్డి, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# 2026-27 విద్యా సంవత్సరానికి కెఎల్‌ఈఎఫ్ లో స్పాట్ అడ్మిషన్లు




**హైదరాబాద్, జూన్ 26 (ప్రజా జ్యోతి) :** కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ(కెఎల్‌ఈఎఫ్) 2026-27 విద్యా సంవత్సరానికి హైదరాబాద్, విజయవాడ క్యాంపస్‌లలో స్పాట్ అడ్మిషన్లను ప్రారంభించిందని అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.ఎస్.ఆర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ జూన్ 22 నుంచి 30 వరకు కేఎల్ విజయవాడ క్యాంపస్, కే.ఎల్.హెచ్ అజీజ్ నగర్ క్యాంపస్, కే.ఎల్.హెచ్ బాచుపల్లి క్యాంపస్, కే.ఎల్.హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ క్యాంపస్‌లలో స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీటెక్, బీబీఏ, ఎంబీఏతో పాటు ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, కామర్స్, వ్యవసాయం, న్యాయశాస్త్రం, ఫార్మసీ, సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్, యానిమేషన్ అండ్ గేమింగ్ కోర్సుల్లో ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 2026-27 బ్యాచ్ విద్యార్థులకు రూ.100 కోట్లకు పైగా మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అభ్యర్థులు తిరిగి చెల్లించని రూ.1,000 దరఖాస్తు రుసుముతో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని, ఎన్ఆర్ఐ, పీఐఓ, ఓసీఐ అభ్యర్థులకు కూడా ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.


# ప్రజా సౌకర్యాలే ధ్యేయం..!

- ప్రతి వార్డులో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం
- ఎమ్మెల్యే కాలే యాదయ్య
- దేవుని ఎర్రవల్లి వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**చేవెళ్ల జూన్ 26(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో ప్రతి వార్డులో ప్రజలకు మెరుగైన రోడ్లు, మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను స్థానిక కౌన్సిలర్ కరికే మీనాక్షి సత్యనారాయణతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి నాణ్యమైన రహదారులు ఎంతో కీలకమని తెలిపారు. ప్రతి వార్డులో ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. మౌలిక వసతుల కల్పన ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమాన ప్రాధాన్యతతో ముందుకు తీసుకెళ్తూ రాష్ట్ర ప్రగతికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. చేవెళ్ల నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ మెంబర్, చింపుల సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, వైస్ చైర్మన్, రాము గౌడ్, కౌన్సిలర్లు, శైలజ ఆగి రెడ్డి, ధవల్గారి గోపాల్ రెడ్డి, మనీషా అనంత్ రెడ్డి, కుర్వ మంగమ్మ మల్లేష్, పైండ్ల మధుసూదన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు, సామ మాణిక్య రెడ్డి, వెంకటేష్ గుప్తా, శంకర్, మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామస్తులు సామా విట్టల్ రెడ్డి, రామకృష్ణ, రాజు, చీర శ్రీనివాస్ యాదవ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# మేజర్ జి.శివ కిరణ్ మృతి పట్ల వేదకుమార్ సంతాపం



**హైదరాబాద్, జూన్ 26 (ప్రజా జ్యోతి) :** ఫోరం ఫర్ ఎ బెటర్ హైదరాబాద్(ఎఫ్.బీ.హెచ్) వ్యవస్థాపకుడు సుకుకి ఎక్స్‌నోరా, జియో మ్యాప్ సొసైటీ స్థాపకుడు మేజర్ జి.శివ కిరణ్(రిటైర్డ్) మరణం పట్ల ఎఫ్.బీ.హెచ్ చైర్మన్ మణికొండ వేదకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ప్రఖ్యాత సామాజిక సేవకుడిగా గుర్తింపు పొందిన మేజర్ శివ కిరణ్, స్థిరమైన వ్యర్థాల నిర్వహణ(సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్) ప్రోత్సాహం, చెత్త ఏరుకునే కార్మికుల(రాగ్ పికర్స్) పునరావాసం, సంక్షేమం కోసం విశేష కృషి చేశారని గుర్తు చేశారు. అంతేకాకుండా హైదరాబాద్‌లో పౌర మౌలిక వసతుల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాల ద్వారా సమాజానికి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, పౌర సంక్షేమానికి సంబంధించిన అనేక కార్యక్రమాల్లో ఆయనతో కలిసి పనిచేసే అవకాశం లభించిందని తెలిపారు. ఆయన సేవలు సమాజానికి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన మరణం సామాజిక సేవా రంగానికి తీరని లోటని అభివర్ణించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునాథన్ రెడ్డికి నివాళులు

అంతిమయాత్రలో పాడె మోసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే. మహిపాల్



**యాలాల్ (జూన్ 26) ప్రజాజ్యోతి** మండలంలోని కమల్‌పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,లక్ష్మీకాంత్ రెడ్డి తండ్రి రఘునాథన్ రెడ్డి మరణించిన విషయం తెలుసుకున్న యాలాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే.మహిపాల్, సీనియర్ నాయకులు హనుమంతు ముదిరాజ్‌తో కలిసి వారి అంత్యక్రియల్లో పాల్గొని నివాళు లర్పించారు. అంతిమయాత్రలో భాగంగా కే. మహిపాల్ పాడె మోసి తన సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి,అమర్‌నాథ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రఘురాం రెడ్డి,గాజుల మన్నన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని రఘునాథన్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రఘునాథన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం ప్రసాదించాలని నాయకులు ఆకాంక్షించారు.

# రైతు భరోసా దరఖాస్తులకు ఆహ్వానం

-జూన్ 15 లోపు పట్టాదారులకు మాత్రమే అవకాశం

-అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలి

-తాండూర్ వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ అధికారిని అరుణ



**తాండూరు జూన్ 26 ప్రజా జ్యోతి :-** తాండూరు సబ్ డివిజన్ పరిధిలోని రైతులు ప్రభుత్వం ద్వారా మంజూరు అయ్యే రైతు భరోసా (ఖరీఫ్ 2026)ఏడాదికి గాను రైతుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తాండూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ అధికారి అరుణ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి సంబంధించి ఈ ఏడాదిలో నూతన దరఖాస్తులను వ్యవసాయ శాఖ ద్వారా స్వీకరిస్తోందని చెప్పారు. ఇప్పటికే రైతు భరోసా సహాయం పొందుతున్న రైతులు మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదన్నారు. దరఖాస్తు సమర్పించిన రైతులు బ్యాంకు అకౌంట్ పుస్తకం,ఆధార్ కార్డు జిరాక్స్ పట్టాదారు పుస్తకం జిరాక్స్, ప్రతులను రైతు భరోసా దరఖాస్తు పత్రంతో సంబంధిత వ్యవసాయ శాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు.

ముఖ్యంగా 15జూన్ 2026 లోపు రిజిస్ట్రేషన్ అయి ఉండాలన్నారు. దరఖాస్తులు పూర్తిచేసిన రైతులు వచ్చే నెల జులై 5 నాటికి పూర్తిచేసిన దరఖాస్తులను సమర్పించడానికి అవకాశం ఉందన్నారు.

# తాండూరు జిల్లా ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ కార్మికురాలు ఆత్మహత్యాయత్నం

-గమనించిన తోటి కార్మికులు చికిత్స కోసం తరలింపు

-సకాలంలో పిఎఫ్ డబ్బులు రాకపోవడంతోనే ఆత్మహత్యాయత్నం

-బాధితురాలు ఆవేదన





**తాండూరు జూన్ 26 ప్రజా జ్యోతి :-** తాండూరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ కార్మికురాలిగా విధులు నిర్వహిస్తున్న హన్మమ్మ అనే కార్మికురాలు గడ్డి మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ?తన అవసరానికి కావల్సిన పీఎఫ్ డబ్బులు సకాలంలో రాకపోవడంతోనే మనస్థాపానికి గురైనట్లు చెప్పారు. శుక్రవారం రోజు తాండూర్ జిల్లా ఆస్పత్రికీ వచ్చిన ఆమె తీవ్ర మనస్థాపానికి గురై గడ్డి మందు సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు చెప్పారు. గమనించిన తోటి కార్మికులు చికిత్స కోసం హైదరాబాద్కు తరలించినట్లు స్థానికులు చెప్పారు. ఇదిలా ఉండగా తాండూరు జిల్లా ఆసుపత్రిలో వినాయక ఏజెన్సీ నిర్వహణలో ఔట్సోర్సింగ్ కార్మికురాలిగా విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తనకు రావాల్సిన పీఎఫ్ సొమ్మును ఇవ్వమని ఎన్నిసార్లు వేడుకున్న సదరు ఏజెన్సీ నిర్వాహకులు ఏ మాత్రం పట్టించుకోలేదని ఆరోపించారు.

# ప్రతి ఒక్క ఓటరు బిఎల్వో లకు ఓటర్ వివరాలు అందజేయాలి

**--రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫామ్ అందజేత తహసిల్దార్ రాములు**

రాజేంద్రనగర్,జూన్ 26 (ప్రజా జ్యోతి) ప్రతి ఒక్క ఓటరు బిఎల్వో లకు ఓటర్ వివరాలు అందజేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ప్రక్రియలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి లోని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో ఆయనకు ఎన్యుమరేషన్ ఫామ్ ను రాజేంద్రనగర్ తహసిల్దార్ బొమ్మ రాములు అందజేశారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ ఎన్యుమరేషన్ ప్రక్రియలో ప్రజాప్రతినిధులు సైతం భాగస్వాములయ్యేలా అధికారులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఓటరుకు ఎలిమినేషన్ ఫామ్ అందజేయాలని బిఎల్ఓ లను కోరారు. ప్రతి ఓటరు ఎలిమినేషన్ ఫామ్ లో మ్యాపింగ్ అయినట్లు అయితే అన్ని వివరాలు సరిచూసుకొని సంతకం చేసి ఫోటోను అంటించి బిఎల్ఓ లకు అందజేయాలన్నారు. మ్యాపింగ్ కాని వారు కూడా 2002 ఓటరు జాబితాలో పేరు చూసుకొని ఎనిమినేషన్ ఫామ్ పూర్తిగా నింపి అందజేయాలని కోరారు. అందరూ ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని తెలిపారు.



రాజేంద్రనగర్ తహసిల్దార్ బొమ్మ రాములు మాట్లాడుతూ బి ఎల్ వో లు ప్రతి ఇంటికి వెళ్లి ఇనుమురేషన్ ఫామ్ అందజేసేటట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పదిమంది బిఎల్వోలకు ఒక సూపర్వైజర్లు నియమించినట్లు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ బిఎల్ఓ లకు సహకరించి ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్వో రాహుల్ రెడ్డి, బిఎల్ఓ సూపర్వైజర్ మౌలిక,జీహెచ్ఎంసీ, బూత్ లెవల్ అధికారులు, స్థానిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డీసీసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు

**-శుభాకాంక్షలు చెప్పిన పలువురు సన్నిహితులు అభిమానులు**



**తాండూరు జూన్ 26 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి కార్యదర్శి ఇందనూరు శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు తాండూరు మండలం జినుగుర్తి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు కార్యకర్తలు సన్నిహితుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తాండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజ్మత్అలీ,ఆత్మ కమిటీ డైరెక్టర్ శామప్ప,శ్రీ రామ లింగేశ్వర దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ ప్రవీణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నరేష్ గౌడ్, శ్రీధర్ గౌడ్,గౌడ సంఘం పెద్దలు యువనాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీనివాస్ గౌడ్ కు కేక్ తినిపించి శుభాకాంక్షలు చెప్పారు. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తన పైన ఉన్న అభిమానం ఎన్నటికీ మరువలేనని చెప్పారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ల సూచనల మేరకు పార్టీ కోసం నిరంతరం పనిచేస్తానని చెప్పారు.

# ప్రజలకు శాస్త్రీయ దృక్పథాన్ని చేరవేయడంలో కమ్యూనిస్టులదే కీలక పాత్ర

**ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి**

**--సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**శంషాబాద్ లో నిర్వహిస్తున్న సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**రాజేంద్రనగర్, జూన్ 26 (ప్రజా జ్యోతి)** ప్రజలకు శాస్త్రీయ దృక్పథాన్ని చేరవేయడంలో కమ్యూనిస్టులదే కీలక పాత్ర అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో నిర్వహిస్తున్న సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ సమాజంలో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడం, మూఢనమ్మకాలను నిర్మూలించడం కమ్యూనిస్టు ఉద్యమం ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రపంచంలో మనిషి పుట్టుకకు సంబంధించిన వాస్తవాలను మత విశ్వాసాల ఆధారంగా కాకుండా, శాస్త్రీయ పరిశోధనల ఆధారంగా ప్రజలకు తెలియజేస్తున్నది కమ్యూనిస్టు ఉద్యమమేనని పేర్కొన్నారు. శాస్త్రవేత్తల పరిశోధనల ప్రకారం ఆధునిక మానవ జాతి మూలాలు ఆఫ్రికా ఖండంలో ఉన్నాయని, అక్కడి నుండి ప్రపంచవ్యాప్తంగా మానవుడు విస్తరించాడని వివరించారు. శాస్త్రీయ దృక్పథాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.దేశ, ప్రపంచ రాజకీయ




పరిణామాలను విశ్లేషిస్తూ, సామ్రాజ్యవాద, కార్పొరేట్ విధానాలు ప్రపంచవ్యాప్తంగా శ్రామిక వర్గంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అన్నారు. కార్మికులు, రైతులు, యువత, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం వామపక్ష ఉద్యమాలు నిరంతరం పోరాడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోసిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్ రావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పర్వతాలు, రామస్వామి, బుద్ధుల జంగయ్య, రామకృష్ణ, యాదిరెడ్డి, యాదయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు వివిధ మండలాల కార్యదర్శులు జిల్లా కార్యవర్గ సభ్యుడు యాదగిరి, శంషాబాద్ మండల కార్యదర్శి నరగిరి తదితరులు పాల్గొన్నారు.

# ది ఫుడ్ ప్లానెట్ రెస్టారెంట్‌లో ఆకస్మిత తనిఖీలు




**శేరిలింగంపల్లి,జూన్ 26 (ప్రజాజ్యోతి):** చందానగర్, లింగంపల్లి పరిధిలోని 'ది ఫుడ్ ప్లానెట్' రెస్టారెంట్‌లో ఆహార భద్రతా అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రెస్టారెంట్ కిచెన్ తీవ్ర అపరిశుభ్రంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వంటగదిలో ఈగలు ముసరడం, గ్రీజుతో నిండిన పైప్‌లైన్లు, పాడైపోయిన గోడలతో పాటు కిచెన్ డ్రైనేజీల్లో ఆహార వ్యర్థాలు పేరుకుపోయి ఉన్నట్లు తేలింది. అంతేకాకుండా,గడువు ముగిసిన (ఎక్స్‌పైరీ డేట్ దాటిన) మాంసం, ఎలాంటి లేబుల్ లేని పెరుగును గుర్తించిన అధికారులు వాటిని అక్కడికక్కడే పారబోయించారు. వంటకు వాడుతున్న చెక్క బోర్డులు, కత్తులు కూడా పూర్తిగా పాడైపోయి ఉన్నాయని అధికారులు వెల్లడించారు.ఆహార భద్రతా నిబంధనల నిర్వహణలో ఈ రెస్టారెంట్ తీవ్ర నిర్లక్ష్యం వహించినట్లు అధికారులు పేర్కొన్నారు. హోటల్ సిబ్బందికి ఎలాంటి మెడికల్ ఫిట్‌నెస్ ధృవీకరణ పత్రాలు లేవని, పెస్ట్ కంట్రోల్ మరియు వాటర్ టెస్టింగ్ రికార్డులను కూడా సరిగ్గా నిర్వహించడం లేదని స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను ఈ రెస్టారెంట్‌కు 100 మార్కులకు గాను కేవలం 51 మార్కులు మాత్రమే లభించాయి.దీనితో, తక్షణమే వంటగదిలో పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలని, గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దుకోవాలని ఆదేశిస్తూ రెస్టారెంట్ యాజమాన్యానికి అధికారులు నోటీసులు జారీ చేశారు.

# మత సామరస్యానికి ప్రతీక 'పీర్ల పండుగ

**తాజా మాజీ కౌన్సిలర్ సోమ్లా నాయక్,మాజీ ఎంపీటీసీ రాధాకృష్ణ గౌడ్,మాజీ వార్డ్ సభ్యుడు వెంకటేష్ ముదిరాజ్**

**కొత్తూరులో భక్తిశ్రద్ధలతో ఘనంగా పీర్ల పండుగ**





**కొత్తూర్ జూన్ 26 (ప్రజా జ్యోతి)** తెలంగాణలో మత సామరస్యానికి ప్రతీక 'పీర్ల పండుగ అని తాజా మాజీ కౌన్సిలర్ సోమ్లా నాయక్,మాజీ ఎంపీటీసీ రాధకృష్ణ గౌడ్ అన్నారు.శుక్రవారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఆల్ మహమ్మదీయ మైనార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పీర్ల పండుగను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాజా మాజీ కౌన్సిలర్ సోమ్లా నాయక్, మాజీ ఎంపిటిసి అనురాధ కృష్ణా గౌడ్,మాజీ వార్డ్ వీరమోని వెంకటేష్ ముదిరాజ్,పీర్ దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.పండుగ సందర్భంగా పీర్ల ఊరేగింపు పుర వీధుల గుండా ఘనంగా సాగింది. భక్తులు సంప్రదాయ పద్ధతుల్లో పీర్లను మోస్తూ భక్తి గీతాలు ఆలపించారు.హిందూ,ముస్లిం సోదరులు కలిసి పాల్గొనడం ద్వారా మత సామరస్యానికి ప్రతీకగా ఈ వేడుక నిలిచింది.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు,చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను విజయవంతం చేశారు. ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన ఈ వేడుక గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, మైనార్టీ నాయకులు ఎండి లతీఫ్,ఎండి హసన్,ఎండి నవాబ్,ఎండి సద్దాం,ఎండి మహబూబ్,ఎండి అఫ్జల్,అడ్డు, అజీజ్,బురన్,సోయల్,ఆబేద్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే మంచి భవిష్యత్ మారకద్రవ్యాలకు దూరంగా ఉండండి




**కేశంపేట జూన్ 26 ప్రజా జ్యోతి** ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కేశంపేట మండల పరిధిలోని నిర్ద వెల్లి గ్రామంలో శుక్రవారం మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేశంపేట సీఐ నరహరి పాల్గొని విద్యార్థులకు యువకులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి మరియు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు సిఐ మాట్లాడుతూ విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లో దురాలవాట్లకు అలవాటు పడకుండా మంచి క్రమశిక్షణతో శ్రద్ధతో చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యతోనే ఏదైనా సాధించవచ్చని అన్నారు మాదక ద్రవ్యాలకు అలవాటు పడి యువత మతిస్థిమితం కోల్పోయి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని డ్రగ్స్ మహమ్మారి ఎందరో జీవితాలను చిందరవందర చేస్తుందని అన్నారు మాదకద్రవ్యాలకు యువత విద్యార్థులు దూరంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ ఉప సర్పంచ్ సపుర అమీర్ పోలీస్ స్పెషల్ బ్రాంచ్ లక్ష్మయ్య వార్డు సభ్యులు నాయకులు జంగయ్య ముత్యాలు కాజా పాషా రాజేందర్ ఫీల్డ్ అసిస్టెంట్ జంగయ్య శ్రీకాంత్ బాలు జంగయ్య శివ తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మనసాన్పల్లి చౌరస్తాలో క్లాసిక్ క్లాత్ షాప్ ప్రారంభం.

**పాల్గొన్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ.**



**కొత్తూర్ జూన్ 26 (ప్రజా జ్యోతి)** మహేశ్వరం మండలంలోని మనసాన్పల్లి చౌరస్తాలో క్లాసిక్ క్లాత్ షాప్ ను యజమాని కేశవరాజు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ హాజరై షాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యాపారంలో దినదిన అభివృద్ధి చెందుతూ జీవితంలో మరి ఎంతో ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ఉప సర్పంచ్ సున్నాల గణేష్, ఎమ్మె వెంకటయ్య, జామకాయల కృష్ణయ్య, బాలు తదితరులు ఉన్నారు.

# మొహర్రం సందర్భంగా శర్బత్ పంపిణీ

**.కార్యక్రమంలో పాల్గొన్న జంపన ప్రతాప్**

**బోయిన్‌పల్లి, జూన్ 26 (ప్రజాజ్యోతి):** మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకుని న్యూ బోయిన్‌పల్లిలోని కడక్‌పురా దర్గా వద్ద నిర్వహించిన మొహర్రం కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ముప్పిడి మధుకర్, అమీర్ అలీ, అరుణ్ యాదవ్ ఆధ్వర్యంలో భక్తులకు శర్బత్ పంపిణీ కార్యక్రమం నిర్వహించగా, జంపన ప్రతాప్ పాల్గొని భక్తులకు శర్బత్ అందజేశారు.ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, కర్బలా యుద్ధంలో హజ్రత్ ఇమామ్ హుస్సేన్ మరియు ఆయన అనుచరులు సత్యం, న్యాయం కోసం ప్రాణత్యాగం చేశారని అన్నారు. వారి త్యాగాలకు గుర్తుగా ప్రతి ఏడాది మొహర్రం సందర్భంగా పీర్ల ఊరేగింపులు





నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు. మత సామరస్యానికి ప్రతీకగా మొహర్రం వేడుకలు నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చోటు, మౌలా, సులేమాన్, ముకేశ్ యాదవ్, అశోక్‌తో పాటు పలువురు ముస్లిం పెద్దలు, యువకులు, కాంగ్రెస్ నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


# 13 ఎకరాల భూమికి నకిలీ

**- డెత్ సర్టిఫికెట్‌తో కోర్టుకే కుచ్చుటోపీ.. ఇద్దరికి రిమాండ్**

**- జై సింగ్--హరికిషన్‌రెడ్డి కుట్ర బట్టబయలు**








**చేవెళ్ల జూన్ 26(ప్రజా జ్యోతి):** 13 ఎకరాల 12 గుంటల విలువైన భూమిని దక్కించుకునేందుకు నకిలీ పత్రాలతో పన్నిన కుట్ర వెలుగులోకి వచ్చింది. తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రంతో కోర్టును తప్పుదారి పట్టించిన కేసులో లంగర్‌హౌస్‌కు చెందిన ఠాకూర్ జైసింగ్, ముడిమ్యాలకు చెందిన గోనె హరికిషన్‌రెడ్డిలను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ముడిమ్యాల గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 111, 116లోని భూమికి సంబంధించి ఈ వ్యవహారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఈ భూమిని 2006లో గోపీలాల్ చౌహాన్, ఏ.జంగయ్యలు జూకంటి బుచ్చయ్యతో పాటు మరో ఎనిమిది మంది రైతుల నుంచి కొనుగోలు చేశారు. అనంతరం 2016లో సుప్రీత్‌సింగ్‌కు సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం.4931/2016 ద్వారా విక్రయించారు. అయితే అదే భూమిపై లంగర్ హౌస్ కు చెందిన జైసింగ్ కన్నేశాడని పోలీసులు తెలిపారు. 2010లోనే తనకు అగ్రిమెంట్ ఆఫ్ సేల్ జరిగిందంటూ చేవెళ్ల కోర్టులో కేసు వేశాడు. ఏ.జంగయ్య మరణాన్ని ఆసరాగా చేసుకుని, నీలి జంగయ్య పేరుతో ఉన్న డెత్ సర్టిఫికెట్‌ను ఏ.జంగయ్యదిగా చూపించి కోర్టును తప్పుదారి పట్టించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ వ్యవహారంలో హరికిషన్‌రెడ్డి జైసింగ్‌కు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. భూమిని జైసింగ్‌కు అప్పగించినట్లు కోర్టులో సాక్ష్యం ఇవ్వడంతో ఎక్స్‌పార్టీ ఆర్డర్ పొందినట్లు తెలిపారు. అనంతరం సేల్‌డీడ్ రద్దు చేయించుకునేందుకు ప్రయత్నాలు జరిగినట్లు వెల్లడించారు. తహసీల్దార్ కార్యాలయంలో భూమి మార్పిడి ప్రక్రియకు ప్రయత్నాలు జరగడంతో విషయం బయటపడింది. బాధితుడు సాగిలి చంద్రశేఖర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆధారాలు సేకరించిన పోలీసులు జైసింగ్, హరికిషన్‌రెడ్డిలను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించింది. అనంతరం ఇద్దరినీ కంది జైలుకు తరలించారు.

# అస్మత్‌పేట్ పాముల బస్తీలో ఘనంగా మొహరం వేడుకలు

**సాంప్రదాయబద్ధంగా నిర్వహించిన పీర్ల ఊరేగింపు -- భారీగా పాల్గొన్న భక్తులు**



**బోయిన్ పల్లి, జూన్ 26 (ప్రజాజ్యోతి):** హస్మత్‌పేట్ 264వ డివిజన్ పరిధిలోని పాముల బస్తీలో మొహరం వేడుకలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏడాది ఆనవాయితీగా నిర్వహిస్తున్న ఈ మొహరం ఉత్సవాల్లో భాగంగా పీర్లను బస్తీ అంతటా ఊరేగింపుగా తీసుకెళ్లి, అనంతరం తిరిగి పీర్ల గద్దె వద్దకు తీసుకువచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, మత సామరస్యం, ఐక్యతకు ప్రతీకగా ప్రతి సంవత్సరం ఇదే విధంగా మొహరం వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ వేడుకల్లో సయ్యద్ హైమద్ సాహెబ్ అధ్యక్షుడు, సయ్యద్ అమీర్ సయ్యద్ ఇమ్రాన్ సయ్యద్ బాషా సయ్యద్ ఖాసిం తదితర ప్రముఖులతో పాటు బస్తీవాసులు, యువకులు, యువతులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కులమతాలకు అతీతంగా.. మొహరం వేడుకలు

**- తోల్కట్టలో ఘనంగా పీర్ల ఊరేగింపు.. ఐక్యత చాటిన గ్రామస్తులు**



**చేవెళ్ల, జూన్ 26(ప్రజా జ్యోతి):** కులమతాలకు అతీతంగా గ్రామస్తులంతా ఒక్కటై మొహరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. తోల్కట్ట గ్రామంలో జరిగిన పీర్ల ఊరేగింపులో అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సోదరభావాన్ని చాటారు. పెద్దలు, యువకులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తిశ్రద్ధలతో సాగిన ఊరేగింపు ఆకట్టుకుంది. పీర్ల ఉత్సవం గ్రామ ఐక్యతకు, పరస్పర స్నేహ భావానికి ప్రతీకగా నిలిచిందని నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బానూరు శివశంకర్ గౌడ్, సర్పంచ్ ఎం.రజిత రవీందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇనాయత్, మాజీ సర్పంచ్ కనకమామిడి శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సూరారం డివిజన్‌లో ఎస్ఐఆర్ ఓటరు వెరిఫికేషన్ ప్రారంభం

**ప్రజలకు అవగాహన కల్పించిన మంత్రి సత్యనారాయణ, పుప్పాల భాస్కర్**

**కత్బుల్లాపూర్ జూన్ 26(ప్రజాజ్యోతి)** సూరారం డివిజన్‌లో ఎస్ఐఆర్ ఓటరు నమోదు వెరిఫికేషన్



ప్రక్రియ ప్రారంభం -- ప్రజలకు అవగాహన కల్పించిన మంత్రి సత్యనారాయణ, పుప్పాల భాస్కర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 129 సూరారం డివిజన్లో పలు బస్తీలలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ా×=) వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సందర్భంగా స్థానిక మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ , డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్లు (దీూాలు), బూత్ లెవల్ ఏజెంట్లు (దీూాలు)తో కలిసి వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఓటరు మహాశయులకు ఓటరు జాబితాలో పేర్ల నమోదు, చిరునామా మార్పు, పేరు, వయస్సు, ఇతర వివరాల సవరణ, కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునే విధానం, అవసరమైన పత్రాలు, వెరిఫికేషన్ ప్రక్రియ తదితర అంశాలపై ప్రజలకు సమగ్రంగా వివరించి అవగాహన కల్పించారు.

# శంషాబాద్ లో రోడ్డు ప్రమాదం

**డివైడర్ను ఢీకొన్న బైకు ఒకరు మృతి, ఒకరికి గాయాలు**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



రాజేంద్రనగర్, జూన్ 26 (ప్రజా జ్యోతి) అతివేగంగా, నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా బైకు నడిపి డివైడర్ కు ఢీకొని ఒకరు మృతి, ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మదనపల్లి వద్ద చోటు చేసుకుంది. శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పాతబస్తీ వట్టెపల్లికి చెందిన అహమదుల్లా ఖాన్ (24) అతని స్నేహితుడు బహాదుర్ పూరకు చెందిన మహమ్మద్ తహాసిఫ్ (26) కు చెందిన ( ాూ 12 ా 5451) బైకుపై ఇద్దరు కలిసి జేపీ ధర్గాకు వెళ్లేందుకు వెళుతుండగా మార్గమధ్యం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మదనపల్లి వద్ద జాతీయ రహదారి పక్కనే ఉన్న డివైడర్ కు బైకు నడుపుతున్న వ్యక్తి మహమ్మద్ తహాసిఫ్ బైకులు అతివేగంగా నిర్లక్ష్యంగా అజాగ్రత్తగా నడుపుతూ రోడ్డు పక్కనే ఉన్న డివైడర్ను అతివేగంగా ఢీకొట్టాడు దేనితో బైకుపై వెనకాల కూర్చున్న అహ్మదుల్లా ఖాన్ (24) తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. బైకు నడుపుతున్న వ్యక్తికి స్వల్ప గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ రోడ్డు ప్రమాదానికి కారణం బైక్ ని అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వెళ్లి రోడ్డుకి పక్కన ఉన్న డివైడర్ కు ఢీకొట్టడం వల్లే తన కొడుకు అహ్మదుల్లా ఖాన్ మృతి చెందాడని బైకు నడుపుతున్న వ్యక్తి మహమ్మద్ తహాసిఫ్ పై తీసుకొని తనకు న్యాయం చేయాలని మృతుడి తండ్రి కోరారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనాల యజమానులకు హెచ్చరిక

**వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**



| SL.No | Vehicle No |
|---|---|
| 1 | TS05EC2936 |
| 2 | TS07CKTR8184 |
| 3 | AP28DF2812 |
| 4 | AP09BJ6635 |
| 5 | AP10AE3168 |
| 6 | AP29BE1796 |
| 7 | 3620C43966 |
| 8 | AP04AX7764 |
| 9 | AP29J3670 |
| 10 | AP16BA8604 |

**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 26(ప్రజాజ్యోతి)** వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి పలు కేసుల్లో పట్టుబడిన 10 ద్విచక్ర వాహనాలను వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో భద్రపరిచినట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ద్విచక్ర వాహనాలకు సంబంధించిన యజమానులు తమ వాహనాలపై ఉన్న చలాన్లను చెల్లించి తీసుకొని పోలేదని, పోస్ట్ ద్వారా నోటీసులు ఇవ్వడంతో పాటు సమాచారం కూడా ఇవ్వడం జరిగిందని అయినా కూడా వాహనాల యజమానులు ఇప్పటివరకు స్పందించలేదన్నారు. అందువలన ప్రింట్ మీడియా ద్వారా చివరిసారిగా తెలియజేయడం జరుగుతుందన్నారు. ఆయా వాహనాల యజమానులు వీలైనంత త్వరగా పోలీస్ స్టేషన్ కు వచ్చి వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్( ఆర్ సి ) ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ ఇతర పత్రాలను రుజువుగా చూపించి చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసి వాహనాలను తీసుకెళ్లాలని సూచించారు. నిర్దేశించిన గడువులోపు ఎవరు తమ వాహనాలను స్వాధీనం చేసుకోకపోతే చట్ట నిబంధనల మేరకు వాటిని బహిరంగ వేలం ద్వారా విక్రయించే చర్యలు చేపడతామని ఆయన హెచ్చరించారు. మరింత సమాచారం కోసం 8712662774 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# సీఎం సహాయనిధి పేదలకు గొప్ప వరం

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**



**కత్బుల్లాపూర్ జూన్ 26(ప్రజాజ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బాచుపల్లికి చెందిన బొల్లం సంజీవ రావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్సకు అవసరమైన ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించారు. వెంటనే స్పందించిన హన్మంతన్న, గౌరవ తెలంగాణ శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్‌గా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి సహకారంతో బాధితులకు వైద్య చికిత్స మరియు శస్త్రచికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ -- ాూజ) ద్వారా రూ.2,75,000/- (రెండు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు) మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మంజూరైన జవీ=ఖీ -- ాూజ పత్రాలను కొలన్ హన్మంత్ రెడ్డి బాధితులక కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "సీఎం సహాయనిధి పేద ప్రజలకు గొప్ప వరం. ఆర్థిక ఇబ్బందులతో చికిత్స పొందలేని వారికి ప్రభుత్వం అండగా నిలుస్తూ వారి జీవితాల్లో ఆశను నింపుతోంది" అని తెలిపారు.

# నిజాంపేట్ సర్కిల్ మున్సిపల్ అధికారుల నిర్లక్షనికి బలైతున్న స్థానిక ప్రజలు.

**సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్.**




**కత్బుల్లాపూర్ జూన్ 26(ప్రజాజ్యోతి)** నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్ డివిజన్ ఇంద్రన్న కాలనీలో గత వారం రోజులుగా డ్రైనేజ్ పొంగి ప్రవహిస్తున్న ఎన్ని సార్లు మున్సిపల్ అధికారులకు, సిబ్బందికీ పిర్యాదు చేసిన కనీసం అటు వైపు చూడడం లేదు సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ నిజాంపేట్ సర్కిల్ పరిధిలో ఎక్కడ చూసిన డ్రైనేజ్ మ్యానువాలు పొంగుతున్నాయి అని అన్నారు. ముఖ్యంగా ప్రగతి నగర్ డివిజన్ ఇంద్రన్న కాలనీలో గత వారం రోజులుగా మ్యానువాల్ పొంగి పోరులుతున్న మున్సిపల్ అధికారులు గాని, సిబ్బంది గాని ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అని అన్నారు. ముఖ్యంగా నిజాంపేట్ సర్కిల్లో శానిటేషన్ అధికారులకు, ఇంజన...

# హస్మత్‌పేట్‌లో అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీ శివదుర్గ--ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు

మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న అమ్మవారి సేవకు నూతన ఆలయ నిర్మాణం -- దండుగుల పార్వతీ యాదగిరి





**బోయిన్‌పల్లి, జూన్ 26 (ప్రజాజ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి--హస్మత్‌పేట్ డివిజన్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ శివదుర్గ, ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు తొలి రోజు అంగరంగ వైభవంగా ప్రారంభమైనట్లు టీపీసీసీ కార్యదర్శి, ఆలయ ధర్మకర్త దండుగుల పార్వతీ యాదగిరి తెలిపారు. వేడుకల సందర్భంగా తెల్లవారుజామున గణపతి హోమంతో పాటు ప్రత్యేక పూజలు, వేద మంత్రోచ్చారణల నడుమ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ధర్మకర్త దండుగుల పార్వతీ యాదగిరి, హారిక (యూఎస్ఏ), ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ దండుగుల అమూల్య భారత్, వర్ష--రవితేజ, శివశంకర్--లక్ష్మీ, సందీప్--అఖిల కుటుంబ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దండుగుల పార్వతీ యాదగిరి మాట్లాడుతూ, గత మూడు దశాబ్దాలుగా ఇదే ప్రదేశంలో శ్రీ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని శివదుర్గ, ఎల్లమ్మ తల్లి, ఆంజనేయస్వామి, నవగ్రహాలతో కూడిన ఆలయాన్ని నిర్మించాలనే సంకల్పంతో తమ మిత్రబృందం సహకారంతో ఈ ఆలయాన్ని నిర్మించామని చెప్పారు. ప్రారంభోత్సవాల్లో భాగంగా తొలి రోజు వివిధ పూజా కార్యక్రమాలు, సాయంత్రం అమ్మవారి ఊరేగింపు, రెండో రోజు యజ్ఞాలు--యాగాలు, మూడో రోజు ఆదివారం అమ్మవారి విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులందరూ అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఆదివారం జరిగే విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు హాజరై అమ్మవారి ఆశీర్వాదం పొందనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు అరవింద్, షహెన్షా, చిన్న, రమణ, శ్రీనివాస్, కనకరాజ్, సత్తి, శ్యాంరావు, వెంకటేష్, ధనరాజ్, మహిళలు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీకగా అన్నదాన సేవ

.ముస్లిం బస్తీలో అన్నదాన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొనడం





**బోయిన్‌పల్లి, జూన్ 26 (ప్రజాజ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి ముస్లిం బస్తీలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొని భక్తులకు అన్నదాన సేవలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా ప్రజలను ఆప్యాయంగా పలకరించి, కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ సేవలో భాగంగా నిర్వహించే ఇటువంటి అన్నదాన కార్యక్రమాలు మత సామరస్యానికి, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, నజీర్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి బ్యాచ్ హల్చల్

**ఉప్పల్, జూన్26,(ప్రజాజ్యోతి)** రామంతపూర్ చిన్న చెరువు ప్రాంగణంలో రాత్రనక పగలనక చిన్న పెద్ద తేడా లేకుండా స్థానికంగా కిరాణా షాపుల్లో సిగరెట్టుకొని దాంట్లో గంజాయి నింపుకొని వాకింగ్ ట్రాక్పై కూర్చొని గంజాయి ఇతర మత్తు పదార్థాలను సేవిస్తూ వచ్చే పోయే వారికి ఇబ్బంది కలగ చేస్తున్నారని అదేవిధంగా ఈ ప్రాంతంలోనే రాత్రి అయ్యిందంటే చాలు గంజాయి బ్యాచ్లు ఒకరినొకరు కొట్టుకోవడం తోపాటు ఇతరులపై దాడి చేయడం సంఘటనలను కూడా జరుగుతున్నాయి. పోలీసు విభాగం వారు తరచూ పెట్రోలింగ్ నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు





# ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి తప్పిదాలకు తావివ్వొద్దు

. బి ఎల్ ఎలకు ఎమ్మెల్యే శ్రీగణేష్ దిశానిర్దేశం

. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు



**బోయిన్ పల్లి, జూన్ 26 (ప్రజాజ్యోతి):** భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంలో భాగంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ వార్డు--7లోని జయలక్ష్మి గార్డెన్స్‌లో బూత్ లెవెల్ ఏజెంట్లు (దీూాలు)తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన యువతను తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేయాలని, ఎలాంటి అవకతవకలు, తప్పిదాలకు తావివ్వకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని బి ఎల్ ఏలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు జాబితాను పరిశీలించాలని, పేరు లేకపోయినా లేదా వివరాల్లో తప్పులు ఉన్నా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేయించాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, ఒక్క ఓటు కూడా గల్లంతు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి బి ఎల్ ఏ పై ఉందని ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి పోలింగ్ బూత్‌లో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసి ఓటర్లకు అవసరమైన సహాయాన్ని అందిస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు--7 పరిధిలోని బి ఎల్ ఏలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పక్కా ఓటరు జాబితాతోనే ప్రజాస్వామ్య బలోపేతం

- సర్ సర్వేకు ప్రజలు సహకరించాలి
- బిఆర్ఎస్ నాయకుడు తోట శేఖర్



**చేవెళ్ల, జూన్ 26(ప్రజా జ్యోతి):** ఓటరు జాబితా ఖచ్చితత్వం కోసం చేపట్టిన 2026 స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని బీఆర్ఎస్ నాయకుడు తోట శేఖర్ కోరారు. ఆలూర్ గ్రామంలో జరుగుతున్న ఇంటింటి సర్వే కార్యక్రమంలో బిఎల్ఓ అధికారులతో కలిసి పాల్గొన్న ఆయన ఓటరు వివరాల ధ్రువీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా తోట శేఖర్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా, తప్పులు ఉంటే సరి చేసేందుకు సర్ సర్వే దోహదపడుతుందని తెలిపారు. ప్రజలు తమ వివరాలను సిబ్బందికి అందించి సహకరించాలని కోరారు. ఖచ్చితమైన ఓటరు జాబితానే ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షణకు ఇది ఎంతో కీలకమని పేర్కొన్నారు.

# మొహర్రం పర్వదినం సందర్భంగా శర్బత్ పంపిణీ

.మత సామరస్యం సమాజానికి బలమని మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



**బోయిన్‌పల్లి, జూన్ 26 (ప్రజాజ్యోతి):** మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకుని ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని అలీ కాంప్లెక్స్ వద్ద నాసిర్ రజా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "మొహర్రం కా శర్బత్" పంపిణీ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మొహర్రం పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, మత సామరస్యం, సోదరభావం, పరస్పర గౌరవం వంటి విలువలే సమాజాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. అన్ని మతాల ప్రజలు పరస్పర సహకారంతో, శాంతి సౌభ్రాతృత్వాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, సయ్యద్ సలీం, సయ్యద్ వసీమ్, మాము, శ్యాంసుందర్, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై మాట్లాడండి.. విమర్శలు మానండి

## కేటీఆర్ వ్యాఖ్యలకు చింపుల సత్యనారాయణ, సమత వెంకట్‌రెడ్డి కౌంటర్



**చేవెళ్ల జూన్ 26(ప్రజా జ్యోతి):** రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షిస్తూ పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి అన్నారు. చేవెళ్లలోని పద్మావతి కన్వెన్షన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై వారు స్పందించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా గతంలో పాలించిన వారు ఇప్పుడు ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదమని అన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను గెలిపించేది, ఓడించేది ప్రజలేనని.. ప్రజా తీర్పే అంతిమమని పేర్కొన్నారు. చందన్‌వెల్లి, సీతారాంపూర్ భూముల విషయంలో గత ప్రభుత్వ వైఖరిని గుర్తు చేస్తూ.. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. రియల్ ఎస్టేట్ పరిస్థితులు అంతర్జాతీయ పరిణామాల ప్రభావంతో మారుతున్నాయని, దీనికి ప్రభుత్వాన్ని కారణంగా చూపడం సరికాదన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్తున్నారని, అక్కడే కేంద్ర మంత్రులు, నిర్ణయాధికారులు ఉంటారని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో సమన్వయం చేసుకోవడం తప్పు కాదన్నారు. గత ప్రభుత్వంలో ప్రారంభం కాని బీజాపూర్ హైవే పనులను సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో ముందుకు తీసుకెళ్లారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలు, రైతులు, పేదల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలతో ప్రజలకు మేలు జరుగుతోందని వివరించారు. గతంలో దళిత సీఎం హామీ ఇచ్చి నెరవేర్చని బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు నీతులు చెప్పడం సరికాదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో గెలుపోటములను నిర్ణయించేది ప్రజలేనని స్పష్టం చేశారు. గత పదేళ్లలో అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామని, అర్హులైన వారికి రేషన్ కార్డులు అందిస్తున్నామని చెప్పారు. ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. మెట్రో విస్తరణ వంటి కీలక అంశాలపై కేంద్రంతో చర్చలు జరిపి ముందుకు తీసుకెళు_న్నారని తెలిపారు. విమర్శలకే పరిమితం కాకుండా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రతిపక్షాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు శైలజ, మద్దెల శ్రీనివాస్, పైండ్ల మధుసూదన్ రెడ్డి, ధవల్గారి గోపాల్ రెడ్డి, మాధవి యాదిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు, మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా, శంకర్, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, మాజీ ఉపసర్పంచ్లు గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మైనార్టీ నాయకులు ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ డివిజన్లో సర్ ఫారమ్ల పంపిణీ అవగాహన కార్యక్రమం

కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్



**ఉప్పల్,జూన్26,(ప్రజాజ్యోతి):** రామంతాపూర్ డివిజన్లో నిర్వహించిన సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) అప్లికేషన్ ఫారమ్ల కార్యక్రమంలో పాల్గొన్న రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్,ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటరు నమోదు, చిరునామా మార్పులు ఇతర వివరాల నవీకరణకు సంబంధించిన సర్ అప్లికేషన్ ఫారమ్లను అందజేస్తూ అవగాహన కల్పించారు. ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా, ఓటరు జాబితాలో పేరు నమోదు అయ్యేలా ప్రజలకు మార్గనిర్దేశనం చేస్తూ ప్రజాస్వామ్య బలోపేతానికి తన వంతు కృషి చేస్తున్నారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి గౌరవం సర్ ఫారమ్ల ద్వారా ప్రతి అర్హుడికి ఓటరు గుర్తింపు ప్రజల హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకుడు మొహమ్మద్ రఫీక్ ఫోటోలో: స్థానిక ప్రజలకు సర్ అప్లికేషన్ ఫారమ్ల గురించి వివరాలు తెలియజేస్తూ, ఫారమ్లను అందజేస్తున్న రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ మొహమ్మద్ రఫీక్, ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగపుత్ర భాస్కర్ మహమ్మద్ షకీల్ గాయత్రి గౌడ్ అంబిక మహేష్ అన్న మొహమ్మద్ సాదిక్ మహమ్మదీ ఇషం స్వామి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ ఇంటింటి సర్వేను పర్యవేక్షించిన శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్ జూన్ 26 ప్రజా జ్యోతి** అల్వాల్ లో ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా మాజీ కార్పొరేటర్ శ్రీ శాంతి శ్రీనివాస్ రెడ్డి బండబస్తీ మరియు టెంపుల్ అల్వాల్ ప్రాంతాల్లో కొనసాగుతున్న ఓటరు నమోదు ప్రక్రియను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఓటరు నమోదు ఫారాల పంపిణీ చేస్తున్న సిబ్బంది పనితీరును ఆయన పర్యవేక్షించారు. ప్రతి అర్హులైన ఓటరికి ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని, నమోదు ప్రక్రియ పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజలు ఓటరు నమోదు ప్రక్రియలో చురుకుగా పాల్గొని, అవసరమైన వివరాలను సక్రమంగా అందించి తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు సహకరించాలని శాంతి శ్రీనివాస్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. అలాగే ఎలాంటి అర్హులైన ఓటరు నమోదు ప్రక్రియకు దూరం కాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు.

# 19 ఏళ్లుగా న్యాయం కోసం 290 మంది పట్టాదారుల పోరాటం

ఇంటి స్థలాల్లో గృహ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని రిలే నిరాహార దీక్ష

ప్రభుత్వం హామీ నిలబెట్టుకొని పేదలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి

**మొయినాబాద్, జూన్ 26 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండలానికి చెందిన 290 మంది పేద పట్టాదారులు తమకు 2007లో ప్రభుత్వం మంజూరు చేసిన 60 గజాల ఇంటి స్థలాల్లో గృహ నిర్మాణానికి అనుమతి కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రం ప్రకారం, 2007లో అప్పటి చేవెళ్ల ఆర్డీఓ ఫైల్ నెం. దీ/1549/2007, తేదీ 21-09-2007 ప్రకారం 290 మంది నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 60 చదరపు గజాల ఇంటి స్థల పట్టాలు మంజూరు చేసినట్లు తెలిపారు. పట్టాలు పొందిన తర్వాత లబ్ధిదారులు స్థలాలను స్వాధీనం చేసుకున్నప్పటికీ, సర్వే నెం.14కు సంబంధించిన కోర్టు వివాదం కారణంగా రెవెన్యూ, పోలీసు అధికారులు గృహ నిర్మాణానికి అనుమతి ఇవ్వలేదని పేర్కొన్నారు. దీంతో గత 19 సంవత్సరాలుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ న్యాయం కోసం పోరాడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

2023లో అదే ప్రాంతంలో "కేసీఆర్ కాలనీ" పేరుతో శిలాఫలకం ఏర్పాటు చేసి ప్రారంభోత్సవం నిర్వహించగా, అప్పటి ప్రజాప్రతినిధులు 290 మంది పట్టాదారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని, ఇటీవల సంబంధిత భూమిని మార్కెట్ అవసరాల కోసం ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుంటున్నట్లు సమాచారం రావడంతో తమ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వం 2007లో మంజూరు చేసిన పట్టాల ప్రకారం అదే స్థలంలో గృహ నిర్మాణానికి వెంటనే అనుమతి ఇవ్వాలని, లేదంటే ప్రత్యామ్నాయంగా సమాన విలువ కలిగిన స్థలాన్ని కేటాయించి 290 మంది పేద కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ రిలే నిరాహార దీక్షలో హిమాయత్‌నగర్ వార్డు-4 సంఘాల అధ్యక్షులు కట్టమీది శ్రీను, కుమ్మరి విట్టల్, కరీం, గోపాల్ నాయక్, ఉపాధ్యక్షులు షాబాద్ సాయి, సురేష్, వడ్ల కలిదాస్ చారి, రేడిపల్లి సుమన్, షాబాద్ నాగరాజు, షాబాద్ ప్రవీణ్, కట్టమీది రాజేందర్, షాబాద్ సందీప్, కట్టమీది రాకేష్, మాల స్వామి, కొమ్ము శ్రీకాంత్, సలీం ఖాన్, కుమ్మరి దర్శన్ తదితరులు పాల్గొని ప్రభుత్వాన్ని తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు,

# ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఔట్, రాజ్ నగర్ కాలనీ, సరస్వతి నగర్ కాలనీలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

**ఉప్పల్,జూన్26,(ప్రజాజ్యోతి)** ఉప్పల్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డిస్థానిక బి ఎల్ ఓ లతో కలసి ఓటర్ల ఇంటింటికి తిరిగి గణన ఫారాలు అందించి సర్ పై అవగాహన కల్పించడం జరిగింది.సర్ యొక్క ముఖ్య ఉద్దేశం మరణించిన వారి ఓట్లు, శాశ్వతంగా వేరొక దగ్గరికి వెళ్లిన వారి ఓట్లు,నకిలీ ఓట్లు,తొలగించి అదేవిధంగా అర్హులైన వారందరి ఓట్లు విస్మరించకుండా పారదర్శకంగా సర్ నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్క ఓటును పరిశీలించి పొరపాటున కూడా అర్హులైన ఏ ఒక్క ఓటర్ పేరు కూడా జాబితా నుండి తొలగిపోకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరారు.



# హమాలీ ఆవిర్భావ సభకు ముఖ్య అతిథిగా కేటీఆర్‌కు ఆహ్వానం

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,



**ఉప్పల్, జూన్ 26,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును మర్యాదపూర్వకంగా కలిసి,జూలై 7న మల్లాపూర్‌లోని వీఎన్ఆర్ గార్డెన్ లో నిర్వహించనున్న హమాలీ ఆవిర్భావ సభకు ముఖ్య అతిథిగా హాజరై సభను విజయవంతం చేయాలని ఆహ్వానించారు.ఈ సందర్భంగా హమాలీ కార్మికుల సంక్షేమం, వారి సమస్యలు, సంఘం చేపడుతున్న కార్యక్రమాల గురించి కేటీఆర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, హమాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హమాలీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే హబ్సిగూడ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు డాక్టర్ బీవీ చారీ పుట్టిన రోజు సందర్భంగా కేటీర్ గపుట్టిన రోజు శు భాకాంక్షలు తెలిపారు.

# టి ఎస్ ఎస్ డబ్ల్యూ జేఏ ఆధ్వర్యంలో 29న ఐ ఎ పి ఆర్ కమిషనర్ కార్యాలయం ముట్టడి

అక్రిడేషన్ కమిటీల్లో ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్

దళిత, గిరిజన జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని సంఘం నాయకుల వెల్లడి

మేడ్చల్ జిల్లా ప్రెస్‌మీట్‌లో ప్రకటించిన నాయకులు




**ఉప్పల్, జూన్ 26,(ప్రజాజ్యోతి):** తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 29న హైదరాబాద్‌లోని ఐ ఎ పి ఆర్ కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర ఉత్సవ సమితి చైర్మన్ ఎల్ల సంతోష్ కుమార్, వైస్ చైర్మన్ ఇడపాక సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని దళిత, గిరిజన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుల మంజూరులో జరుగుతున్న వివక్షను నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అక్రిడేషన్ కమిటీల్లో ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని, అర్హులైన జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కమిటీల్లో ఇతర వర్గాల ఆధిపత్యం కొనసాగిస్తూ దళిత, గిరిజన జర్నలిస్టులను పక్కన పెట్టే విధానాన్ని నిలిపివేయాలని కోరారు. దళిత, గిరిజన జర్నలిస్టులకు అక్రిడేషన్ కమిటీల్లో స్థానం కల్పించినప్పుడే సామాజిక న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో దళిత, గిరిజన జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న వారి పిల్లలకు నూరుశాతం రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ముట్టడి కార్యక్రమానికి దళిత, గిరిజన జర్నలిస్టులు, సంఘాలు, ప్రజాసంఘాలు, సామాజిక న్యాయవాదులు మద్దతు తెలిపి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దత్రపు దేవా, నెమ్మది వెంకన్న, మేడ్చల్ జిల్లా నాయకులు కందుకూరి ప్రశాంత్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అలరించిన మొహరం వేడుకలు



**యాచారం, జూన్ 26 (ప్రజాజ్యోతి):** మొహరం వేడుకలు మండల పరిధిలో భక్తిశ్రద్ధలతో ఆద్యంతం అలరించాయి. కురుమిద్దలో మోహరం సందర్భంగా పీర్లను వీధుల్లో ఊరేగించారు. పీర్లను ఊరేగించి ఉత్సవాలను జరుపుకోగా.. వేడుకల్లో కుల మతాలకతీతంగా అంతా పాల్గొన్నారు. పీర్లను పూలు, దట్టీలు, సుగంధ ద్రవ్యాలతో అందంగా అలంకరించి డప్పు వాయిద్యాలు, మేళతాళాల నడుమ ఊరేగింపు అత్యంత వైభవంగా కొనసాగింది. పీర్లకు మహిళలు ఘనంగా హారతులు పట్టారు. ప్రజలు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వేడుకలు సోదర భావానికి, మతసామరస్యానికి ప్రతీకగా నిలిచాయి. ఊరేగింపు ప్రదర్శనను ప్రజలంతా ఆసక్తితో తిలకించారు. పీర్ల ఊరేగింపు చూపరులను ఆకట్టుకుంది. దాని గుణం, సహనశీలత, మానవతా విలువల్ని పెంపొందించుకోవడమే మొహరం సందేశం అని నిర్వహకులు చెప్పారు. వేడుకల్లో నిర్వాహకులు, ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువత సమాజం దేశం పట్ల బాధ్యతాయుతంగా ఉండాలి.!

డ్రగ్స్ గంజాయి వంటి మాదకద్రవ్యాలకు దూరంగా యువత...

ఒక మంచి మార్గాన్ని ఎంచుకొని ముందుకు సాగాలి

మహేశ్వరం డిసిపి కె నారాయణ రెడ్డి



**ఇబ్రహీంపట్నం జూన్ 26 ప్రజాజ్యోతి:** యువత సమాజం దేశం పట్ల బాధ్యతాయుతంగా ఉండాలని డిసిపి నారాయణరెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, ఇబ్రహీంపట్నం పోలీసులు గురునానక్ ఇంజనీరింగ్ కళాశాల వారితో సంయుక్తంగా, శుక్రవారం ఇబ్రహీంపట్నంలోని గురునానక్ కళాశాల ప్రధాన ఆడిటోరియంలో నిర్వహించిన మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహేశ్వరం డిసిపి కె నారాయణరెడ్డి, ఏసిపి కెపివి రాజు, డ్రగ్స్ మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం డిసిపి మాట్లాడుతూ... యువత విద్యార్థులు డ్రగ్స్ గంజాయి వంటి మాదకద్రవ్యాలపై అవగాహనకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజం దేశం పట్ల బాధ్యతాయుతంగా ఉండాలని ఆయన అన్నారు. చెడు అలవాట్లకు బానిసలు కాకుండా, ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని లేనియెడల కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిసిపి హెచ్చరించారు. డ్రగ్స్ పై ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా యువతకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు. విద్యార్థులచే డ్రగ్స్ పై వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి, ఎస్సైలు, ఇతర పోలీస్ సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# తులేకాలన్ గ్రామంలో విషాదం..

ట్రాక్టర్ ఇనుప చక్రం మీద పడి చిన్నారి మృతి

చిన్నారి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి లోనైన గ్రామస్తులు



**ఇబ్రహీంపట్నం జూన్ 26 ప్రజాజ్యోతి:** తులేకాలన్ గ్రామంలో ట్రాక్టర్ ఇనుప చక్రం మీద పడి చిన్నారి మృతి చెందిన విషాద ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం, తులేకలాన్ గ్రామనికి చెందిన జక్కుల లింగం, మాధవి దంపతులకు ఒక కుమారుడు, కుమార్తె అభిరామి(3) ఉన్నారు. శుక్రవారం ఇంటి పక్కన నిలిపిన ట్రాక్టర్ ఇనుప చక్రాలు వద్ద ఆడుకుంటుండగా, ఒక్కసారిగా ఇనుప చక్రం చిన్నారిపై పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే చిన్నారిని ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యలో మృతి చెందింది.చిన్నారి మృతి పట్ల, కుటుంబ సభ్యులు గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. దీంతో తులేకాలన్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

# ఓటు హక్కు పవిత్రతను కాపాడాలి

----మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్

ఎంసీ పల్లి మున్సిపాలిటీలో ఎస్ఐఆర్ సర్వే ప్రారంభం



**శామీర్ పేట్, జూన్ 26,(ప్రజాజ్యోతి)** ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కే మూలస్థంభమని, అర్హులైన ప్రతీ ఒక్కరికి ఓటు ఉండేలా చూడడం ప్రతీ పౌరుడి బాధ్యత అని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ అన్నారు. శుక్రవారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధి ఉద్దెమర్రిలో బూత్ నంబర్ 148,149, 150, పోతారం 110 బూత్లలో ఇంటింటికి ఎస్ఆర్ఐ సర్వేను బీఎల్ వో లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించడం, బోగస్ ఓట్ల నమోదు వంటి అంశాలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందన్నారు. ఓటర్ల జాబితా సవరణలో ప్రతీ ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. బీ ఎల్ వో లు ఇంటింటికి వచ్చి ఓటు హక్కు పై దరఖాస్తులు అందజేస్తారని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ గా నమోదు చేసుకోవాలన్నారు. ఏమైనా తప్పులు ఉంటే వెంటనే సరి చేసుకోవాలన్నారు. అప్రమత్తంగా లేకపోతే ఓట్లు గల్లత్తయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు పెద్దిరెడ్డి శ్రీలత వెంకట్ రెడ్డి, రాజిగళ్ళ లత, నాయకులు దామోదర్ రెడ్డి, పట్టా బాల్ నరసింహ,నర్సిములు, బి ఎల్ వో లు సునీత, పెంటమ్మ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## భారత్‌లో కొత్త మోటార్‌సైకిళ్ల తయారీ!



అమెరికాకు చెందిన ప్రీమియం బైక్ తయారీ సంస్థ హార్లే డేవిడ్‌సన్, భారతీయ ద్విచక్ర వాహన దిగ్గజం హీరో మోటోకార్ప్ తమ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయనున్నాయి. ఇరు సంస్థలు కలిసి ఎంట్రీ లెవల్ పెర్ఫార్మెన్స్ మోటార్‌సైకిళ్లు, క్రూయిజర్ మోడళ్లను సంయుక్తంగా అభివృద్ధి చేయనున్నాయి. వీటిని భారతదేశంలోనే తయారు చేస్తారు. ఇక్కడి నుండి అంతర్జాతీయంగా, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లకు ఎగుమతి చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి.

**హార్లే 'బ్యాక్ టు బ్రిక్స్' వ్యూహం**

2019 నుంచి 2025 మధ్య కాలంలో హార్లే డేవిడ్‌సన్ అంతర్జాతీయ రిటైల్ విక్రయాలు 40 శాతం తగ్గాయి. దీంతో కంపెనీ మార్జిన్లు 18% దెబ్బతిన్నాయి. డీలర్ల లాభాలు ఏకంగా 80% మేర క్షీణించాయి. ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు 'బ్యాక్ టు బ్రిక్స్' పేరుతో కొత్త వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రస్తుత ప్లాట్‌ఫారమ్‌ల ఆధారంగా రాబోయే మూడేళ్లలో 20 కొత్త మోడళ్లు, వేరియంట్లను మార్కెట్లోకి తీసుకురావాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా ప్రీమియం విభాగంలో మరింత విస్తృతంగా వినియోగదారులను చేరుకోవాలని కంపెనీ భావిస్తోంది.

**వ్యూహాత్మకంగా భారత్‌లోకి రీఎంట్రీ**

హార్లే డేవిడ్‌సన్ 2011లో హర్యానాలోని బావల్‌లో ప్లాంట్ ఏర్పాటు చేసింది. నష్టాల కారణంగా 2019లో భారత్‌లో తయారీ కార్యకలాపాలను నిలిపివేసింది. తర్వాత 2020లో హీరో మోటోకార్ప్‌తో లైసెన్సింగ్, పంపిణీ ఒప్పందం కుదుర్చుకుంది. డీల్‌లో భాగంగా మోటార్‌సైకిళ్ల విక్రయం, సర?వసింగ్‌తో పాటు సంయుక్తంగా కొత్త మోడళ్ల రూపకల్పన, తయారీ చేపట్టాలని నిర్ణయించారు. ఈ భాగస్వామ్యంలో తొలి ఉత్పత్తిగా వచి?చన హెచ్‌డీ ఎక్స్440 ఎక్స్‌షోరూమ్ ధర రూ.2.35 లక్షల నుంచి ప్రారంభమవుతోంది. ఇదే ప్లాట్‌ఫారమ్‌పై హీరో మావ్రిక్ పేరుతో మరో మోడల్‌ను విక్రయిస్తోంది. ఇప్పుడు ఈ భాగస్వామ్యం అంతర్జాతీయ ఎగుమతుల దిశగా కీలక అడుగులు వేస్తోంది. వ్యాపారణ విస్తరణ వ్యూహంపై హార్లే డేవిడ్‌సన్ స్పందిస్తూ.. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో తమ బ్రాండ్ విస్తరణకు హీరో మోటోకార్ప్ కీలక భాగస్వామి అని పేర్కొంది. అయితే కొత్త ఉత్పత్తులపై పూర్తి వివరాలను వెల్లడించలేదు. మరోవైపు హీరో మోటోకార్ప్ సీఈఓ హర్షవర్ధన్ చితాలే మాట్లాడుతూ, ఈ ఏడాది మరిన్ని హార్లే బ్రాండెడ్ మోటార్‌సైకిళ్లు విడుదలవుతాయని ధృవీకరించారు. గ్లోబల్ మార్కెట్లలో అనుకూలత ఉంటే భారత్‌లో తయారైన మోడళ్లను ఇతర దేశాల్లో విక్రయించే నిర్ణయం పూర్తిగా హార్లే--డేవిడ్‌సన్‌దేనని స్పష్టం చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో ఎక్స్440, హీరో మావ్రిక్ మోడళ్లు కలిపి దేశంలో 14,375 యూనిట్లు అమ్ముడయ్యాయి. 350సీసీ - 500సీసీ విభాగంలో సుమారు 11 శాతం మార్కెట్ వాటాతో, హీరో మోటోకార్ప్ ప్రస్తుతం బజాజ్ ఆటో, రాయల్ ఎన్‌ఫీల్డ్ తర్వాత మూడో అతిపెద్ద సంస్థగా నిలిచింది. పరిశ్రమ వర్గాల అంచనా ప్రకారం, ఈ ప్రీమియం మోటార్‌సైకిల్ విభాగంలో ఆపరేటింగ్ మార్జిన్లు సాఫ్ట్‌వేర్ ఎగుమతుల కంటే అధికంగా ఉండటం గమనార్హం.

**ఏడాది చివర్లో 'హార్లే--డేవిడ్‌సన్ స్ప్రింట్'**

ప్రస్తుతం మార్కెట్లో ఉన్న హార్లే-డేవిడ్‌సన్ ఎక్స్440, హీరో మావ్రిక్ మోడళ్లకు మంచి ఆదరణ లభించడంతో ప్రస్తు ఆర్థిక సంవత్సరంలో మరిన్ని కొత్త మోడళ్లను విడుదల చేయాలని ఇరు సంస్థలు నిర్ణయించాయి. వీటిలో తొలి మోడల్‌గా 'హార్లే--డేవిడ్‌సన్ స్ప్రింట్' ఈ ఏడాది చివర్లో మార్కెట్లోకి వచ్చే అవకాశముంది. అనంతరం దశలవారీగా మరిన్ని మోడళ్లను ప్రవేశపెట్టనున్నారు. వీటిలో కొన్ని మోడళ్లను భారత్ నుంచి తొలిసారిగా అభివృద్ధి చెందుతున్న అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేయనున్నట్లు పరిశ్రమ వర్గాల సమాచారం.

# రివర్స్ గేర్‌లో గోల్డ్, సిల్వర్..
# క్రమేణా తగ్గుముఖం పడుతున్న ధరలు



**న్యూఢిల్లీ :** బంగారం, వెండి ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. గతకొద్ది నెలలుగా ఆకాశమే హద్దు అన్నట్టు దూసుకుపోయిన రేట్లు.. ఇప్పుడు అంతే వేగంతో దిగొస్తున్నాయి. ఈ ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో గడిచిన దశాబ్దంలోనే ఎన్నడూలేనంతగా గోల్డ్ విలువ క్షీణించింది. ఇప్పటిదాకా 12 శాతం రేట్లు పడిపోయాయి. 2016 డిసెంబర్ నుంచి చూస్తే.. 3 నెలల వ్యవధిలో ఈ స్థాయిలో ధరల క్షీణత ఇదే. సిల్వర్ వాల్యూ సైతం నాలుగేండ్లలో భారీ పతనాన్ని చవిచూసింది. 17.6 శాతం తగ్గింది. 2022 జూన్ తర్వాత ఇప్పుడే ఇంతటి క్షీణత అంటున్నాయి మార్కెట్ వర్గాలు. నిజానికి వరుసగా 15 నెలలు పరుగులు పెట్టిన పుత్తడి, వెండి ధరలు.. ఒక్కసారిగా రివర్స్ గేర్‌లోకి వెళ్లడంతో మార్కెట్‌లోనూ స్తబ్ధత నెలకొన్నది. కొనుగోలుదారులు వేచిచూసే ధోరణిని అవలంబిస్తున్నారు మరి.

**అంతర్జాతీయ మార్కెట్‌లో..**

అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ధరల పతనం స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ ఏడాది జనవరి 28న ఔన్స్ గోల్డ్ ఆల్‌టైమ్ హై రికార్డును సృష్టిస్తూ 5,417 డాలర్లు పలికింది. సిల్వర్ తొలిసారి 117 డాలర్లుగా నమోదైంది. అయితే ఇప్పుడున్న ధరలతో పోల్చితే బంగారం 24 శాతం, వెండి దాదాపు 47 శాతం తగ్గాయి. ప్రస్తుత ట్రెండ్‌నుబట్టి ఇంకా తగ్గవచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే భారతీయ మార్కెట్‌లోనూ రేట్లు మరింత దిగివస్తాయన్న అభిప్రాయాలు మార్కెట్ నిపుణుల్లో వ్యక్తమవుతున్నాయి.

**నిపుణుల మాటేంటి?**

అమెరికా డాలర్ బలపడటం, యూఎస్ బాండ్ ఈల్డ్స్ పెరుగడం, ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్ల పెంపు అంచనాలు.. బంగారం, వెండి ధరల్ని కిందికి లాగుతున్నాయని మెజారిటీ మార్కెట్ విశ్లేషకుల మాట. ఇన్నాళ్లూ తమ పెట్టుబడులకు రక్షణ కవచంగా గోల్డ్, సిల్వర్‌ను భావించిన మదుపర్లు.. వాటిని ఎడాపెడా కొనేశారు. అయితే తిరిగి అమ్మకాలకు దిగుతుండటం కూడా డిమాండ్‌ను దెబ్బ తీస్తున్నదని ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు. ఇక స్టాక్ మార్కెట్లలో టెక్నాలజీ షేర్లలో నెలకొన్న అమ్మకాల ఒత్తిడి సైతం గోల్డ్, సిల్వర్ రేట్లను దిగజార్చుతున్నాయని చెప్తున్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం భయాలూ డౌన్ ట్రెండ్‌కు దారితీస్తున్నాయి. ఇదిలావుంటే అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధంతో పశ్చిమాసియాలో ఏర్పడిన సంక్షోభం కూడా గోల్డ్, సిల్వర్ మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నది. మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతల కారణంగా గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు ధరలు విజృంభించిన సంగతి విదితమే. ఇరాన్ దాడులతో గల్ఫ్ దేశాల్లో క్రూడాయిల్, గ్యాస్ ఉత్పత్తికి బ్రేకులుపడ్డాయి. అందుకే డిమాండ్‌కు తగ్గ సరఫరా లేక రేట్లు పరుగులు పెట్టాయి. అయితే అమెరికా-ఇరాన్ డీల్.. పరిస్థితుల్ని కొంతమేర అదుపులోకి తెచ్చాయి. దీంతో ముడి చమురు రేట్లూ దిగువముఖం పట్టాయి. ఫలితంగా అధిక ఇంధన ధరలతో ద్రవ్యోల్బణం భయాల మధ్య బంగారం, వెండి కొనుగోలు కోసం ఎగబడ్డ మదుపర్లు.. ఒక్కసారిగా వాటిని అమ్మేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇది కూడా ధరల క్షీణతకు కారణమేనన్న అభిప్రాయాలున్నాయి. గల్ఫ్ వార్‌కు ముగింపు కార్డుపడితే మార్కెట్‌లో పెద్ద కరెక్షనే ఉంటుందన్న అంచనాలూ వస్తుండటం గమనార్హం.

**స్పాట్ మార్కెట్‌లో మరింత తగ్గిన ధరలు**

దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరల పతనం కొనసాగుతున్నది. గత మూడు రోజుల్లో 24 క్యారెట్ తులం పుత్తడి రేటు రూ.7,000 పడిపోగా, కిలో వెండి విలువ రూ.19,500 క్షీణించింది. గురువారం ఢిల్లీలో పసిడి ధర రూ.2,800 దిగి రూ.1,45,300గా ఉన్నది. అలాగే వెండి రేటు కిలో రూ.5,000 పడిపోయి రూ.2, 26,000గా నమోదైంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ గోల్డ్ రూ.1,450 తగ్గి రూ.1,29, 550 వద్ద నిలిచింది. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ 21.15 డాలర్లు క్షీణించి 3,978.06 డాలర్లుగా ఉన్నది. సిల్వర్ 57.10 డాలర్లుగా ట్రేడైంది.

ఈ ఏడాది జనవరి-మార్చిలో 10 శాతం పెరిగిన బంగారం ధర.

ఈ జనవరి-ఫిబ్రవరిలో 28 శాతం ఎగిసిన వెండి రేటు.

జనవరి 29న గోల్డ్, సిల్వర్ రేట్లు ఆల్‌టైమ్ హైగా నమోదు.

రూ.1,83,000 పలికిన తులం పుత్తడి, రూ.4,04,500 చేరిన కిలో వెండి.

2025లో 65 శాతం, 2024లో 28 శాతం పుంజుకున్న పసిడి విలువ. వెండి ధరలూ 148 శాతం, 22 శాతం చొప్పున పెరుగుదల.

గత ఏడాది 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.58,750, కిలో వెండి రేటు రూ.1,49,300 వృద్ధి.

## ఆసియా మార్కెట్ల భారీ పతనం.. ఎందుకీ బ్లడ్‌బాత్?



ఇంటర్నెట్ డెస్క్: ఆసియా స్టాక్ మార్కెట్లు నేడు భారీగా కుప్పకూలాయి. అమెరికా మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలతో భారీగా పతనమయ్యాయి. దక్షిణ కొరియా బెంచ్ మార్కెట్ ఇండెక్స్ కోస్పీ ఏకంగా 8 శాతం మేర పతనం కాగా.. జపాన్‌కు చెందిన నిక్కీ 5 శాతం మేర క్షీణించింది. టెక్ స్టాక్స్‌లో అమ్మకాలు ఈ పతనానికి కారణమయ్యాయి. నేడు మన మార్కెట్‌లకు సెలవు కావడం గమనార్హం. గిఫ్ట్ నిఫ్టీ మాత్రం శుక్రవారం ఉదయం 100 పాయింట్ల మేర క్షీణించింది. శుక్రవారం నాటి ట్రేడింగ్ సెషనల్‌లో కోస్పీ దాదాపు 8.2 శాతం మేర పతనమైంది. దీంతో ట్రేడింగ్‌ను 20 నిమిషాల పాటు నిలిపివేశారు. అటు జపాన్ నిక్కీ సైతం 5 శాతం, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ 2.4 శాతం, చైనా బ్లూచిప్ సీఎస్ఐ300 ఇండెక్స్ 2.9 శాతం, షాంఘై కాంపోజిట్ సైతం 2 శాతం మేర క్షీణించాయి. జూన్ 23న కూడా ఇదే తరహాలో ఆసియా మార్కెట్‌లో అమ్మకాలు కనిపించాయి. నేడు మళ్లీ అదే స్థాయిలో మార్కెట్లు పడిపోయాయి. మెమొరీ, స్టోరేజీ చిప్‌ల ధరల కారణంగా యాపిల్ తన ఐప్యాడ్, మ్యాక్‌బుక్ ధరలను భారీగా పెంచిన సంగతి తెలిసిందే. దీంతో ఏఐ మౌలిక వసతుల కల్పనపై చేస్తున్న ఖర్చు, పెరుగుతున్న సెమీ కండక్టర్ల ధరలు బిగ్ టెక్ కంపెనీలనూ వదలడం లేదన్న సంకేతాలను పంపింది. దీంతో యాపిల్ షేరు విలువ నిన్న ఒక్కరోజే 6.1 శాతం మేర క్షీణించింది. 25 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువ ఆవిరైంది. ఎన్విడియా, మైక్రోసాఫ్ట్, అల్ఫాబెట్ షేర్లు కూడా పతనమయ్యాయి. ఈ ఉదంతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మౌలిక సదుపాయాల కోసం భారీగా అప్పులు చేసి పెడుతున్న పెట్టుబడులు దీర్ఘకాలంలో స్థిరంగా కొనసాగుతాయా లేదా అనే అనుమానాలను ఇన్వెస్టర్లలో నెలకొల్పింది. ఏఐ పెట్టుబడులపై ఆలోచనలో పడేసింది. ఈ క్రమంలోనే చైనాకు చెందిన సీఎస్ఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇండెక్స్ 5 శాతం, సీఎస్ఐ 5జీ కమ్యూనికేషన్ ఇండెక్స్ 6.3 శాతం, హాంగ్ సెంగ్ టెక్ ఇండెక్స్ 3.3 శాతం చొప్పున క్షీణించాయి.

# టీ20ల్లో సంచలనం..
# స్వదేశంలో భారత్‌ను చిత్తు చేసిన ఐర్లాండ్!



సంచలనాలకు నెలవైన టీ20ల్లో పెద్ద జట్టైన భారత్‌కు ఐర్లాండ్ ఊహించని షాకిచ్చింది. రెండు మ్యాచ్‌ల సిరీస్ తొలి పోరులో టీమిండియాను 34 పరుగుల తేడాతో ఓడించింది. 183 పరుగుల ఛేదనలో హిట్టర్లతో నిండిన భారత జట్టు అలవోకగా గెలుస్తుందనుకుంటే.. ఐరిష్ బౌలర్లు గొప్పగా కట్టడి చేశారు. మాథ్యూ హెులార్డ్(3-28)తో మిడిలార్డర్‌ను దెబ్బతీయగా.. అభిషేక్ శర్మ(50),శివం దూబే(25) కాసేప పోరాడాడు. ఫలితంగా సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది ఆతిథ్య జట్టు.

టీ20 వరల్డ్‌కప్‌ను మూడుసార్లు ముద్దాడిన భారత్‌ను చిన్న జట్టైన ఐర్లాండ్ ఓడించింది. స్వదేశంలో బ్యాటుతో, బంతితో, ఫీల్డింగ్‌లోనూ అద్భుతంగా రాణించిన ఐరిష్ టీమ్ సంచలన విజయంతో టీమిండియాకు షాకిచ్చింది. తొలుత ఆడిన ఐర్లాండ్. 183 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. రికార్డు వీరులైన భారత బ్యాటర్ల ముందు ఈ లక్ష్యం ఏం నిలుస్తుంది అనుకున్న వారి అంచనాలు తప్పని ఐర్లాండ్ నిరూపించింది.

పొట్టి వరల్డ్‌కప్‌లో ఇరగదీసిన ఓపెనర్ సంజూ శాంసన్(5) బంతిని వికెట్ల మీదకు ఆడుకోగా.. ఇషాన్ కిషన్(1).. శ్రేయస్ అయ్యర్(3) ఇలా వచ్చి అలా వెళ్లారు. ఐరిష్ బౌలర్లు ఒత్తిడి పెంచే ప్రయత్నాన్ని అభిషేక్ శర్మ(50) అర్థ శతకంతో నీరుగార్చాడు. కానీ బౌన్సర్లు, షార్ట్ పిచ్ బంతులతో టీమిండియా హిట్లర్లకు కళ్లెం వేశారు. సుందర్(9), తిలక్ వర్మ(19) సైతం నిలబడలేదు. చూస్తుండగానే ఐదు వికెట్లు పడడంతో శివం దూబే(25), అక్షర్ పటేల్(15) గెలిపించే ప్రయత్నం చేశారు. ఏడో వికెట్‌కు 35 రన్స్ చేసిన దూబేను మూంద్రా రిటర్న్ క్యాచ్‌తో వెనక్కి పంపాడు. డెలానీ ఓవర్లో సిక్సర్ కొట్టే క్రమంలో టెక్టర్ చేతికి చిక్కాడు అక్షర్. దాంతో.. టీమిండియా ఓటమి ఖాయమైంది. సిక్సర్‌తో ఆశలు రేపిన హర్షిత్ రానా(8) బౌండరీ వద్ద దొరికగా.. 19వ ఓవర్ చివరి బంతికి అర్ష్‌దీప్ సైతం ఔటయ్యాడు. భారత్ 148కే ఆలౌటవ్వగా.. 34 రన్స్ తేడాతో ఐర్లాండ్ గెలుపొందింది. భారత బౌలర్లు పంజా విసిరినా ఐర్లాండ్ భారీ స్కోర్ కొట్టింది.

టాస్ ఓడిన జట్టుకు శుభారంభమివ్వాలనుకున్న ఓపెనర్ రాస్ అడైర్(12)ను ఔట్ చేసి హర్షిత్ రానా(3-24) తొలి వికెట్ అందివ్వగా.. హ్యారీ టెక్టర్(0)ను అర్ష్‌దీప్ సింగ్(2-28) పెవిలియన్ పంపాడు. తర్వాతి ఓవర్లో టిమ్ టెక్టర్(17)ను రానా డగౌట్ చేర్చగా 30 పరుగులకే మూడు వికెట్లు పడ్డాయి. ఆ దశలో ఆచితూచి ఆడాలనుకున్న బెంజమిన్ కాలిట్జ్(15)ను దూబే బోల్తా కొట్టించాడు. కష్టాల్లో పడిన జట్టును కెప్టెన్ లొర్కాన్ టక్నర్(50), గరెత్ డెలానీ(49)లు ఆదుకున్నారు. టపటపా నాలుగు వికెట్లు పడిన దశలో టక్నర్, డెలానీ నిలబడ్డారు. మరో వికెట్ పడకుండా.. రన్‌రేటు తగ్గకుండా స్కోర్ బోర్డును నడిపించారిద్దరూ. దూబే ఓవర్లో ఫోర్, డబుల్స్‌లో ఐరిష్ సారథి అర్ధ శతకం సాధించాడు. కానీ హర్షిత్ ఓవర్లో టక్నర్.. తిలక్ వర్మ చేతికి చిక్కడంతో 115 వద్ద ఐదో వికెట్ పడింది. డెత్ ఓవర్లలో గేర్ మార్చిన గెలానీ బౌండరీలు రాబట్టగా.. ఐర్లాండ్ నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 182 పరుగులు చేయగలిగింది.

# స్పోర్ట్స్

## లీగ్ దశలో ఒక్క గోల్ ఇవ్వలే..
## ఆరో జట్టుగా మెక్సికో రికార్డు..!



ఆద్యంతం వేడుకలా సాగుతున్న ఫిఫా వరల్డ్‌కప్ 2026లో మెక్సికో చరిత్ర సృష్టించింది. లీగ్ దశలో మూడుకు మూడు మ్యాచుల్లో విజయాలతో నాకౌట్‌కు వెళ్లిన ఆతిథ్య జట్టు.. ప్రత్యర్థిని ఒక్కగోల్ కూడా కొట్టనివ్వలే. తద్వారా.. లీగ్ దశలో శత్రు జట్టుకు ఒక్క గోల్ సమర్పించుకోని జట్టుగా రికార్డు పుస్తకాల్లో నిలిచింది. మొత్తంగా సాకర్ వరల్డ్‌కప్‌లో ఈ అరుదైన ఫీట్ సాధించిన ఆరో జట్టుగా మెక్సికో గుర్తింపు తెచ్చుకుంది. ఈసారి ఫిఫా వరల్డ్‌కప్‌లో రికార్డులు బద్ధలవుతున్నాయి. లీగ్ దశ 33వ మ్యాచ్‌లోనే వంద గోల్స్ నమోదవ్వడం ఓ రికార్డైతే.. ఆతిథ్య మెక్సికో ప్రత్యర్థికి ఒక్క గోల్ ఇవ్వకుండానే నాకౌట్ చేరింది. బుధవారం చెక్ రిపబ్లిక్‌ను 3-0తో చిత్తు చేసి.. హ్యాట్రిక్ విజయాలతో ఔరా అనిపించిన మెక్సికో వరల్డ్‌కప్ చరిత్రలో అరుదైన ఫీట్ సొంతం చేసుకుంది. ఇదివరకూ నెదర్లాండ్స్(1974), బ్రెజిల్(1986), ఇటలీ(1990), అర్జెంటీనా(1998), ఉరుగ్వే (2018).. ఈ ఐదు జట్లు మాత్రమే లీగ్ దశలో ప్రత్యర్థిని ఒక్క గోల్ కొట్టనివ్వలేదు.

గ్రూప్ ఏలోని మెక్సికో తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను 0-2తో ఓడించింది. రెండో గేమ్‌లో దక్షిణ కొరియాను వణికిస్తూ 1-0 విజయం సాధించింది. బుధవారం చెక్ రిపబ్లిక్‌ను 3-0తో ఓడించిన మెక్సికో నాకౌట్ బెర్తు పట్టేసింది. మూడు విజయాలు.. ఆరు పాయింట్లతో అగ్రస్థానం దక్కించుకుంది మెక్సికో. 32వ రౌండ్ తొలి మ్యాచ్‌లో మంగళవారం ఎస్టాడియో అజ్టెకాను ఎడ్సన్ అవ్వరెజ్ సారథ్యంలోని మెక్సికో ఢీకొట్టనుంది.



# 6 క్యారవాన్లు, 50 మంది అసిస్టెంట్లు.. విజయ్ దేవరకొండ డిమాండ్ వార్తలపై స్పందించిన నిర్మాత

టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం వరుస క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఆయన నటిస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'రణబాలి'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఇటీవల ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించి సోషల్ మీడియాలో పలు వార్తలు వైరల్‌గా మారాయి. 'రణబాలి' చిత్రీకరణ సమయంలో విజయ్ దేవరకొండ ఐదు కారవాన్లు ఏర్పాటు చేయాలని కోరారని, తన వెంట పెద్ద సంఖ్యలో అసిస్టెంట్లు ఉండాలని డిమాండ్ చేశారనే ప్రచారం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. ఈ వార్తలు అభిమానుల్లో చర్చకు దారితీశాయి. ఈ ప్రచారంపై ఇప్పటికే విజయ్ దేవరకొండ బృందం స్పందించింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని స్పష్టం చేసింది. హీరోపై కావాలనే తప్పుడు ప్రచారం జరుగుతోందని పేర్కొంది. అసత్య కథనాలను ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని విజయ్ టీమ్ హెచ్చరించింది. తాజాగా ఈ వివాదంపై చిత్ర నిర్మాత రవి కూడా స్పందించారు. షూటింగ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని, విజయ్ దేవరకొండ నుంచి అసాధారణమైన డిమాండ్లు ఏవీ రాలేదని ఆయన స్పష్టం చేశారు. విజయ్ ఎప్పుడూ పనిపట్ల నిబద్ధతతో వ్యవహరిస్తారని, సమయపాలనకు ప్రాధాన్యం ఇస్తారని నిర్మాత తెలిపారు. ఆయనపై వస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని తేల్చిచెప్పారు. ఇక 'రణబాలి' సినిమా విషయానికి వస్తే, ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ సరసన రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తున్నారు. దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నారు. 1854 నుంచి 1878 మధ్య బ్రిటిష్ పాలన కాలంలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చిత్రం రూపొందుతున్నట్లు సమాచారం. పీరియడ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు ఇప్పటికే మంచి బజ్ ఏర్పడింది. సినీ వర్గాల సమాచారం ప్రకారం 'రణబాలి' చిత్రీకరణ దాదాపు 90 శాతం పూర్తయింది. మిగిలిన భాగాన్ని వేగంగా పూర్తి చేసి సినిమాను సెప్టెంబర్ 11న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, కాన్సెప్ట్ విజువల్స్ సినిమాపై అంచనాలను పెంచాయి. విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్ చిత్రాల్లో ఒకటిగా 'రణబాలి' రూపొందుతున్నట్లు టాక్ వినిపిస్తోంది.

## ఉత్కంఠను కలిగించేలా 'తత్వం' ట్రైలర్




కొత్త కథలు, వినూత్నమైన కథలకు తెలుగు ప్రేక్షకుల్లో మంచి ఆదరణ ఉంటుంది. సినిమా చూస్తున్నంత సేపు వాళ్లని ఎంగేజ్ చేయగలిగితే ఆ సినిమా చిన్నదైనా పెద్ద విజయాన్ని అందిస్తారు. ముఖ్యంగా మర్డర్ మిస్టరీ జానర్ సినిమాల్లో ఉండే ఉత్కంఠ, స్క్రీన్‌ప్లే ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటుంది. ఇప్పుడు ఇదే కోవలో ఓ వైవిధ్యమైన కథాంశంతో ప్రేక్షకులకు థ్రిల్ కలిగించే అంశాలతో రాబోతున్న చిత్రం 'తత్వం'. దినేష్ తేజ్, దష్విక.కె హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి అర్జున్ కోల దర్శకుడు. త్రయతి ఇషాని క్రియేషన్స్, ఎస్.కె.ప్రొడక్షన్స్ సంయుక్త నిర్మాణంలో వంశీ సీమకుర్తి, శ్వేత పసుపులేటీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం సాయంత్రం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఎడిటర్ విప్లవ్ నైషదం మాట్లాడుతూ " ఈ సినిమా జర్నీ ఎంతో స్పెషల్.. ఈ సినిమా కోసం అందరూ ఎంతో కష్టపడ్డారు. అర్జున్ సాఫ్టవేర్‌రంగం నుంచి వచ్చి ఎంతో ఇష్టంతో ఈ సినిమాకు దర్శకత్వం చేశాడు. ఎంతో అనుభవం ఉన్న దర్శకుడిలా ఈ చిత్రాన్ని డీల్ చేశాడు,. ఆద్యంత ఎంతో ఉత్కంఠభరితంగా ఉంటుంది. ఈ ప్రాజెక్ట్‌లో భాగమైనందుకు నాకు సంతోషంగా ఉంది' అన్నారు. సంగీత దర్శకుడు చేతన్ భరద్వాజ్ మాట్లాడుతూ " ఈ రోజుల్లో చిన్న సినిమాల ద్వారా మంచి కంటెంట్‌ను ఇస్తున్నారు. ఆడియన్స్ కూడా ఆదరిస్తున్నారు. ఇది కూడా ఆ కోవలోకి వచ్చే చిత్రమే. ఈ సినిమా అందరికి తప్పకుండా నచ్చుతుంది. మంచి ఎమోషనల్ కనెక్టవిటి ఉన్న థ్రిల్లర్. సంగీతానికి స్కోప్ ఉన్న చిత్రమిది. అర్జున్ ఎంతో ప్రతిభ ఉన్న దర్శకుడు' అన్నారు. నిర్మాత వంశీ సీమకుర్తి మాట్లాడుతూ " ట్రైలర్ అందరికి నచ్చింది. సినిమా కూడా చాలా బాగుంటుంది. దర్శకుడు అనుకున్నది అనుకున్నట్లుగా స్క్రీన్‌పై ప్రజెంట్ చేశాడు. ఈసినిమా మంచి అవుట్ పుట్ రావడానికి అందరూ సహకరించారు. అందరూ ఈ సినిమాను థియేటర్‌లో చూసి ఆదరించాలని కోరుకుంటున్నాను' అన్నారు. దర్శకుడు అర్జున్ కోలా మాట్లాడుతూ " ఈ మూవీ టైటిల్, కాన్సెప్ట్‌ను మన చుట్టు జరుగుతున్న ఇన్‌సిడెంట్స్ ఆధారంగా తయారుచేసుకున్నాను. సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్ ఇది. దినేష్ తేజ్ వినగానే వెంటనే ఓకే చేశాడు. ఈ సినిమా కోసం అందరూ దిబెస్ట్ ఇచ్చారు. కథ తప్పకుండా అందర్ని ఎంగేజింగ్‌గా ఉంటుంది. వంశీ గారి అన్వేషణ తరహాలోనే అందర్ని కట్టిపడేసే సినిమా ఇది. ఈ సినిమాలో ఉంటే ట్విస్ట్ ఆడియన్స్‌కు షాకింగ్‌గా ఉంటుంది।' అన్నారు. హీరో దినేష్ తేజ్ మాట్లాడుతూ 'నేను కలిసి పనిచేయాలనుకున్న టెక్నిషియన్స్‌తో ఈ సినిమాలో వర్క్ చేశాను. ఈసినిమాతో చాలా మంది కొత్తవాళ్లు పరిచయం అవుతున్నారు. అందరం చాలా కష్టపడ్డాం. అది సినిమా చూసిన తరువాత అందరికి తెలుస్తుంది. ఇక మీద నా సినిమాలకు గ్యాప్ రాదు.




# 4 నెలల్లో షూటింగ్ కంప్లీట్.. 'వారణాసి'పై రాజమౌళి బిగ్ అప్‌డేట్!

మహేశ్ బాబు, ఎస్.ఎస్.రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ పాన్ వరల్డ్ ప్రాజెక్ట్ 'వారణాసి' సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ సినీ అభిమానుల్లో భారీ అంచనాలను పెంచుతోంది. ఈ చిత్ర షూటింగ్ మరో నాలుగు నెలల్లో, అంటే ఈ ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్ మొదటి వారానికల్లా పూర్తిగా ముగియనుందని దర్శకుడు రాజమౌళి స్వయంగా వెల్లడించారు. ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన 'అన్సీ ఇంటర్నేషనల్ యానిమేషన్ ఫెస్టివల్'లో పాల్గొన్న ఆయన ఒక అంతర్జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాలను పంచుకున్నారు. సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవబోయే భారీ యాక్షన్ సీక్వెన్స్‌ల చిత్రీకరణతో పాటు వారణాసిలోని ముఖ్యమైన భాగాల షూటింగ్ కూడా ఇప్పటికే విజయవంతంగా పూర్తయిందని, ప్రస్తుతం కేవలం కథను అనుసంధానం చేసే చిన్న చిన్న సన్నివేశాలను మాత్రమే తెరకెక్కిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఇక ఈ ప్రతిష్ఠాత్మక చిత్రాన్ని ఐమాక్స్ ఫార్మాట్‌లో రూపొందించడంపై రాజమౌళి ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ కథ ఐమాక్స్ స్క్రీన్‌పై చూస్తేనే అద్భుతమైన అనుభూతిని ఇస్తుందని తాము ముందుగానే భావించామని, అయితే ఈ ఫార్మాట్ కోసం కథలో ఎలాంటి ప్రధాన మార్పులు చేయలేదని కేవలం సాంకేతిక పరమైన సర్దుబాట్లు మాత్రమే చేశామని తెలిపారు. సాధారణంగా మన కళ్లు సినిమా స్కోప్ ఫార్మాట్‌కు అలవాటు పడ్డాయని, అందువల్ల అటు ఐమాక్స్, ఇటు సినిమా స్కోప్ రెండింటికీ సరిపోయేలా 'అనోమార్ఫిక్ ఫ్రేమింగ్' పద్ధతిని ఉపయోగించి దృశ్యాలను చిత్రీకరించినట్లు వివరించారు. దీనికోసం ప్రారంభంలో కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ, ఆ తర్వాత పని చాలా సులభంగా సాగిపోయిందని జక్కన్న చెప్పుకొచ్చారు. ఇక గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తున్న ఈ భారీ బడ్జెట్ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల కానుంది.

# తెలంగాణలో జరిగిన వాస్తవ ఘటనలతో 'సర్కారు బాయి'




శ్రీరామ్ నిమ్మల, వర్షిక హీరో హీరోయన్స్ గా నటిస్తున్న సినిమా 'సర్కారు బాయి'. ఈ చిత్రాన్ని డెక్కన్ ఫిలింస్ సమర్పణలో ప్రొడ్యూసర్ తుమ్మల ప్రఫుల్ రాం రెడ్డి నిర్మిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రాంతంలో జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు లారా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. అప్పటి తెలంగాణ సమాజాన్ని ప్రతిబింబిస్తూ నీటి సమస్యలు, కుల వివక్ష, అణగారిన వర్గాల జీవిత పోరాటం వంటి అంశాలను దర్శకుడు లారా కళ్లకు కట్టినట్లు తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు హీరో శ్రీరామ్ నిమ్మల పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ మూవీ టీమ్ బర్త్ డే పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో తెలంగాణ పల్లె యువకుడిగా ఎంతో సహజంగా శ్రీరామ్ నిమ్మల కనిపిస్తున్నారు. ప్రస్తుతం "సర్కారు బాయి" సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఈ నెల 17వ తేదీ నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. చేగుంట సమీపంలోని రెడ్డిపల్లి అనే ఊరిలో "సర్కారు బాయి" చిత్రీకరణ జరుపుతున్నారు. ఈ లెంగ్తీ షెడ్యూల్ లో సినిమాలోని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ప్రొడ్యూసర్ తుమ్మల ప్రఫుల్ రాం రెడ్డి ఈ చిత్రాన్ని ఎక్కడా రాజీ పడకుండా హై క్వాలిటీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మిస్తున్నారు. హీరో శ్రీరామ్ నిమ్మల, హీరోయిన్ వర్షిక, ముఖ్య నటీనటులు బాహుబలి ప్రభాకర్, నాగ మహేష్ లపై సీన్స్ షూటింగ్ చేస్తున్నారు. జూలై నెలాఖరు వరకు ఈ భారీ షెడ్యూల్ కొనసాగనుంది. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని అప్డేట్స్ త్వరలో మేకర్స్ వెల్లడించనున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.
Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com